విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డిస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి-4 సంచిక-334 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమార్ ఆదివారం 27, అక్టోబర్ 2024 హైదరాబాద్ పేజీ:16 వెల రూ.6/-



# ఇటు బెబ్బులి... అటు గజరాజు

## వన్యమృగాలతో సంచారం

అడవుల జిల్లా ఆదిలాబాద్ వన్య మృగాల సంచారంతో వణికిపోతోంది. కవ్వాల్ అభయారణ్యంలో ఇప్పటికే పులి ఎంట్రీ ఇచ్చిందన్న సమాచారం కలకలం రేపుతోంది. మరోవైపు మహారాష్ట్ర తడోబా, తిప్పేశ్వరం అభయారణ్యాల నుండి పులుల వలస.. ప్రాణహిత దాటొచ్చేందుకు సిద్దంగా ఉన్న మదపుటేనుగుల గుంపుతో ఉమ్మడి ఆదిలాబాద్ అటవీ ప్రాంత వాసుల భయం అమాంత పెరిగిపోతోంది. ఇప్పటికే ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండల సమీప అటవీ ప్రాంతంలో పులి సంచారం టెన్షన్ పెడుతోంది. రెండు రోజులుగా బోథ్ మండలంలోని చింతల్ బోరి, చింతగూడ, నేరేడుపల్లె, రేండ్లపల్లిలో సంచరించిన పులి.. నేరేడుపల్లె సమీపంలో ఓ ఆవుపై దాడి చేసి హతమార్చింది.

అక్షరవిజేత, ఆదిలాబాద్ :



- కవ్వాల్ అభయారణ్యంలో పులి ఎంట్రీ
- మహారాష్ట్ర తడోబా, తిప్పేశ్వరం అభయారణ్యాల నుండి పులుల వలస.
- బోథ్ మండల సమీప అటవీ ప్రాంతంలో పులి సంచారం
- మాయమైన పులి వజ్జర్ అడవుల్లోకి వెళ్లే అవకాశం
- అడవి బిడ్డలు భయంతో వణికిపోతున్నారు.
- దాడిలో రెండు మేకల మృతి చెందగా ఒక మేకకు గాయాలయ్యాయి.
- మరో వైపు కొమురంభీం,ఆసిపాబాద్ జిల్లా సరిహద్దులోని ఏనుగు సంచారం

-2లో

# గులాబీ నేతలకు ఉచ్చు బిగుస్తొందా...

## ఫస్ట్ అరెస్ట్ ..ఆ మంత్రులేనా

అక్షరవిజేత,హైదరాబాద్ :

తెలంగాణలో అసలేం జరుగుతోంది.. పొంగులేటి మాటలు.. తెలంగాణ రాజకీయాలను షేక్ చేస్తున్నాయ్. కొత్త చర్చకు దారి తీస్తున్నాయ్. బీఆర్ఎస్ సర్కార్ హయాంలో.. వివిధ శాఖల్లో జరిగిన అవకతవకలపై జరుగుతోన్న విచారణ తుది దశకు వచ్చిందని బీఆర్ఎస్ పాలనలో జరిగిన అనేక కుంభకోణాల్లో ఏదో ఒకటి దీపావళిలోపే టపాసులా పేలుతుందన్నది పొంగులేటి మాట.

-మిగతా3లో

# టార్గెట్...పదవులు..



## టీబీజేపీ నేతలు దూకుడు

- బీజేపీ నేతలకు టార్గెట్ ఫిక్స్ అయ్యిందా?
- మూడు ఎమ్మెల్సీ సీట్లు గెలవాల్సిందేనా?
- వీటిలో సక్సెస్ అయ్యినవారికే పదవులా?

అక్షరవిజేత,హైదరాబాద్ బ్యూరో:

తెలంగాణ బీజేపీ నేతలకు టార్గెట్ ఫిక్స్ అయ్యిందా? మూడు ఎమ్మెల్సీ సీట్లు గెలవాల్సిందేనా? స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించడమే లక్ష్యంగా అడుగులు వేయనున్నారా? వీటిలో సక్సెస్ అయ్యినవారికే పదవులా? ప్రస్తుతం అవుననే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి.

-మిగతా3లో

# బీ.సీ కమిషన్ పర్యటన నేపథ్యంలో పకడ్బందీ ఏర్పాట్లు

-7లో

- సన్నాహక సమావేశంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్



# జర్నలిస్టు ఇళ్ల నిర్మాణం కోసం మరో 1ఎకరా స్థలం మంజూరీ కోసం ప్రయత్నం

శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గాంధీని కలిసిన జర్నలిస్టులు



అక్షర విజేత శేరిలింగంపల్లి...,

తెలంగాణ పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని శనివారం శేరిలింగంపల్లి మండల జర్నలిస్టులు కలిశారు. శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ (%ఖఔజీ%) ఆధ్వర్యంలో రాష్ట్ర, జిల్లా స్థాయి జర్నలిస్టు నాయకులతో కలిసి ఎమ్మెల్యేను కలిసిన జర్నలిస్టులు తమ ఇళ్ల నిర్మాణం కోసం ఎమ్మెల్యే గాంధీకి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే గాంధీ సహకారంతో గతంలో చందానగర్ లోని

-మిగతా2లో

# విద్యావేత్త నరేందర్ రెడ్డిపై కాంగ్రెస్ పార్టీ నజర్

- అధిష్టానం పిలుపుతో హుటాహుటిన ఢిల్లీకి పయనం.
- పలువురు ఢిల్లీ పెద్దలతో భేటీ అయ్యే అవకాశం 5లో
- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ప్రచారం లో ముందు వరుసలో నరేందర్ రెడ్డి.



# కందుకూరులో రెచ్చిపోతున్న మట్టి మాఫియా

-8లో

- రోజు వందల టిప్పర్లు నడుస్తున్న పట్టించుకోని అధికారులు





# 60 గజాల్లో అక్రమ నిర్మాణాలు

-4లో

- అక్రమ నిర్మాణాలపై పలుమార్లు ఫిర్యాదులు అందినా పట్టించుకోని అధికారులు
- అక్రమ నిర్మాణాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని
- డిమాండ్ చేస్తున్న స్థానిక వాసులు

# ఇటు బెబ్బులి.. అటు గజరాజు

అక్కడి నుండి మాయమైన పులి వజ్జర్ అడవుల్లోకి వెళ్లే అవకాశం ఉందని, అక్కడి నుంచి మహారాష్ట్ర వైపు వెళ్లే అవకాశం ఉందని అటవీశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే ఇదే సమయంలో నిర్మల్ జిల్లా సారంగాపూర్ సెక్షన్ పరిధిలోని ఇప్పచెల్మ, పెండల్దరి అటవీ పరిదిలో పులి కనిపించందన్న సమాచారంతో అటవీ శాఖ అధికారులు అలర్ట్ అయ్యారు. అటవీ సమీప గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు ఫారెస్ట్ అధికారులు. మరోవైపు సారంగాపూర్ మండలం రవీంద్రనగర్‌లో మేకల మందపై పులి దాడి చేసిన సంఘటన చోటుచేసుకోవడంతో అడవి బిడ్డలు భయంతో వణికిపోతున్నారు. ఈ దాడిలో రెండు మేకల మృతి చెందగా ఒక మేకకు గాయాలయ్యాయి. మోహన్ నాయక్ అనే కాపలాదారుడు మేకల మందను మేతకు తీసుకెళ్లిన సమయంలో ఈ ఘటన చోటు చేసుకున్నట్లు అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. స్థానిక ప్రజలు.మరో వైపు కొమురంభీం ఆసిపాబాద్ జిల్లా సరిహద్దులోని మహారాష్ట్రలో ఏనుగు సంచారం కనిపించడంతో తూర్పు ప్రాంత ప్రజల్లో భయం రెట్టింపు అయ్యింది. ఆరు నెలల క్రితం మహారాష్ట్ర నుండి ప్రాణహిత దాటి కొమురంభీమ్ జిల్లాలో అడుగు పెట్టి ఇద్దరు రైతులను హతమార్చి వెళ్లిన ఏనుగు తాజా గా మరొసారి జిల్లాలో అడుగు పెట్టే అవకాశం ఉందన్న సమాచారంతో జిల్లా అటవీ శాఖ అప్రమత్తమైంది. మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా అహేరీ అటవీ ప్రాంతంలో ఏనుగు కదిలికలను మహారాష్ట్ర అటవీ అధికారులు గుర్తించి కొమురం భీమ్ జిల్లా అధికారులకు సమాచారం ఇవ్వడంతో కాగజ్ నగర్ కారిడార్ అటవీ ప్రాంతంలోని ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు అధికారులు.గత ఏప్రిల్ నెలలో మహారాష్ట్ర గడ్చిరోలి జిల్లా అహేరీ మీదుగా ప్రాణహిత దాటి కొమురంభీమ్ జిల్లాలోకి ప్రవేశించిన ఏనుగు ఏప్రిల్ 3న చింతలమానేపల్లి మండలం బాబాపూర్ గ్రామంలో వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన రైతు అల్లూరి శంకర్ పై దాడిచేసి హతమార్చింది. 24 గంటల వ్యవధిలోనే ఏప్రిల్ 4న పెంచికలపేట మండలం కొండపల్లి గ్రామానికి చెందిన కారుపోశన్న అనే మరో రైతును వ్యవసాయ పనుల నిమిత్తం పొలానికి వెళ్తున్న క్రమంలో కాలుతో తొక్కి చంపేసింది. ఈ వరుస సంఘటనలతో ప్రజలతోపాటు అటవీ అధికారులకు కంటిమీద కునుకులేకుండా పోయింది.మదపుటేనుగును సరిహద్దులు కాగజ్ నగర్ కారిడార్ పరిదిలోని అటవీ అదికారులు మూడు రోజులు నానాతంటాలు పడక తప్పలేదు. డ్రోన్ కెమెరాలతో ఏనుగును గుర్తించిన అటవీశాఖ ప్రాణహిత దాటించేందుకు అష్టకష్టాలు పడ్డారు. కేవలం జిల్లా సరిహద్దుకు 35 కిలో మీటర్ల దూరంలో మాత్రమే సంచరిస్తున్న ఏనుగు మళ్లీ ప్రాణహిత దాటి జిల్లాలోకి ఎంట్రీ ఇచ్చే అవకాశాలు లేకపోలేదని మహారాష్ట్ర అటవీశాఖ తెలపడంతో జిల్లా వాసుల్లో భయం అమాంతం పెరిగింది.

## జర్నలిస్టు ఇళ్ల నిర్మాణం కోసం మరో 1ఎకరా స్థలం మంజూరీ కోసం ప్రయత్నం

సర్వే నెంబర్ 174లో కేటాయించిన 1 ఎకరం స్థలంలో జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు సహకరించాలని, ఈ స్థలం పక్కనే ఉన్న సర్వే నెంబర్ 152లో మరో 1ఎకరా స్థలాన్ని జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం మంజూరీ చేసే విధంగా ఎమ్మెల్యే గాంధీ చొరవ తీసుకోవాలని కోరారు. %ఖఔజీ% రాష్ట్ర కార్యదర్శి ఫైళ్ల విట్టల్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్, జిల్లా ఉపాధ్యక్షుడు గంట్ల రాజిరెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ సాగర్ ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేతో సమావేశమై ఇళ్ల నిర్మాణంపై చర్చించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు నాయకులు మాట్లాడుతూ దశాబ్దాలుగా శేరిలింగంపల్లిలో జర్నలిస్టులుగా పనిచేస్తూ సొంత ఇళ్లు లేక ఇబ్బందులు పడుతున్న జర్నలిస్టుల కోసం ఎమ్మెల్యే గాంధీ సహకారంతో చందానగర్ లోని సర్వే నెంబర్ 174లో 1 ఎకరం భూమిని ప్రభుత్వం కేటాయించిందని అన్నారు. జర్నలిస్టులకు కేటాయించిన భూమిలో ఎమ్మెల్యే గాంధీ చేతుల మీదుగా గతంలో పూజా కార్యక్రమాలు నిర్వహించిన విషయాన్ని గుర్తుచేశారు. జర్నలిస్టుల ఇళ్ల కోసం కేటాయించిన భూమిలో ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు సహకరించాలని, భూమి కేటాయింపులో ముందుండి మంజూరు చేయించిన ఎమ్మెల్యే గాంధీ ఇళ్ల నిర్మాణంలో సైతం సహకరించాలని కోరారు. శేరిలింగంపల్లిలో జర్నలిస్టుల సంఖ్య ఎక్కువగా ఉన్న కారణంగా పక్కనే ఉన్న సర్వే నెంబర్ 152లో ఉన్న మరో 1 ఎకరా స్థలాన్ని మంజూరు చేయించే విదంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ జర్నలిస్టుల సొంతింటి కలను సాకారం చేసేందుకు చందానగర్ లో కేటాయించిన భూమిలో ఇళ్ల నిర్మాణం కోసం తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుముఖంగా ఉన్నారని తెలిపారు. చందానగర్ సర్వే నెంబర్ 152లో 1 ఎకరా స్థలం మంజూరు కోసం తాను గతంలో హామీ ఇచ్చానని, సదరు స్థలం జర్నలిస్టుల హౌసింగ్ కోసం కేటాయించేందుకు చర్యలు తీసుకుంటానని ఆయన అన్నారు. శేరిలింగంపల్లి మండల జర్నలిస్టుల సొంతింటి కలను సాకారం చేసేందుకు తాను జర్నలిస్టులకు అండగా ఉంటానని, సమిష్టి కృషితో ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకుందామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్, టెంజు కార్యవర్గ సభ్యులు, మండల పరిధిలోని జర్నలిస్టులు పాల్గొన్నారు.

## కల్వకుంట్ల కుటుంబంది రాజకీయ వ్యభిచారం కాదా

### సూటిగా ప్రశ్నించిన జువ్వాడి కృష్ణారావు



అక్షర విజేత కోరుట్ల ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్తో పాటు మొత్తం కల్వకుంట్ల కుటుంబం చేసేదంతా రాజకీయ వ్యభిచారమేనని రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలోని కృష్ణరావు స్వగృహం జువ్వాడి భవన్లో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో డబ్బుకు అమ్ముడుపోయి దొంగ ఓటు వేశాడని అప్పటి ఎమ్మెల్యే మీ తండ్రి కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ను కే చంద్రశేఖర రావు పార్టీ నుంచి బహిష్కరించారు ఇది నిజం కదా ఇది మీరు చేసిన రాజకీయ వ్యభిచారం కాదా గతంలో తెలంగాణ రాష్ట్ర శాసనసభకు ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ టిడిపి కమ్యూనిస్టుబిఎస్పీ పార్టీలకు చెందిన శాసనసభ్యులను పార్టీ పి రాయింపుల ద్వారా మీ పార్టీలో చేర్చుకుని రాజకీయ వ్యభిచారానికి పాల్పడ్డారా లేదా అని అన్నారు హత్య రాజకీయాలకు పాల్పడింది టిఆర్ఎస్ నాయకులేనని ఇందుకు నిదర్శనంగా గతంలో కోరుట్ల పట్టణంలో కౌన్సిలర్ గా ఉన్న కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ పై హత్యా ప్రయత్నం చేసింది మీప్రభుత్వం హయాంలో కాదాగతం లో మంథని ప్రాంతానికి చెందినఇరువురు భార్యాభర్తలైన హైకోర్టు న్యాయవాదులను పట్టపగలు నడి రోడ్డుపై దారుణంగా హత్య చేసింది టిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో కాదా అని కృష్ణారావు నిలదీశారు హత్యా రాజకీయాలు పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించి రాజకీయ వ్యభిచారానికి పాల్పడింది కల్వకుంట్ల కుటుంబం అని అన్నారు ఆనాడు జీవన్ రెడ్డి తో పాటు మేమంతా కూడా కాంగ్రెస్ పార్టీ జెండా చేతపట్టి అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం మూసివేసిన చక్కెర ఫ్యాక్టరీ కోసం రైతులకు మద్దతు ధర చెల్లించడం కోసం రుణ మాఫీ కోసం పోరాటం చేషమని అన్నారుకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అంతకుముందు శాసనసభ ఎన్నికల మేనిఫెస్టోలో ఏ అంశాలనైతే ప్రకటించారో ఇప్పుడు ఆ హామీలను అమలు చేస్తున్నాం అని అన్నారు కల్వకుంట్ల సంజయ్ ఇప్పటికైనా మీ తండ్రిని కేసీఆర్ ఎందుకు పార్టీ నుంచిబహిష్కరించరోజగిత్యాల జిల్లా ప్రజలకు చెప్పే ధైర్యం ఉందా అని సూటిగా ప్రశ్నించారు ఈ విలేకరుల సమావేశంలో జువ్వాడి కృష్ణారావుతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులుఆడెపు మధు అంతడుపుల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు

# టార్గెట్... పదవులు..

బాహుబలి మూవీలో కాలకేయుడ్ని అంతం చేసిన వారికే.. మహిష్మతి సింహాసనం అప్పగించాలన్నది యువరాజులకు టార్గెట్ ఫిక్స్ చేశారు శివగామి. ఇదే పరిస్థితి తెలంగాణ బీజేపీ నేతల వంతైంది. తెలంగాణలో ప్రభుత్వ వైఫల్యాలని ఎండగట్టి.. వచ్చే ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు కాషాయపార్టీ అడుగులు వేస్తోందట. అందుకే.. టీబీజేపీ నేతలు దూకుడు పెంచారనే వార్తలు జోరుగా వినిపిస్తున్నాయి. స్థానిక సంస్థలు, ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని.. కాషాయ పార్టీ వ్యూహాత్మకంగా ముందుకు వెళ్తోందట. నేతల మధ్య ఉన్న విభేదాలు పక్కన పెట్టి.. పార్టీని బలోపేతం చేసేందుకు అధిష్టానం పావులు కదుపుతోందట. అందుకే.. బీజేపీ రాష్ట్ర సంస్థాగత ఇన్‌ఛార్జ్ సునీల్ బన్సల్ వేగంగా పావులు కదుపుతున్నారనే వార్తలు గుప్పుమంటున్నాయి. రేవంత్‌రెడ్డి సర్కారు అమలు చేస్తున్న రైతు రుణమాఫీ, రైతు భరోసా వంటి పథకాల్లో ఏవైనా తప్పిదాలు ఉంటాయని కాషాయనేతలు వెతుకుతున్నట్లు సమాచారం. ఇప్పటివరకూ అన్నదాతల సమస్యలపై పోరాటాలు చేస్తూ వస్తున్న రాష్ట్ర బీజేపీ.. తాజాగా మూసీ, హైడ్రాపై ఫోకస్ పెట్టినట్లు వార్తలు వినిపిస్తున్నాయి.

ఇప్పటి వరకు ఆ పార్టీలో అధ్యక్ష, మిగతా విభాగాల పదవుల కోసం నేతల మధ్య విపరీతమైన పోటీ నెలకొంది. తెలంగాణ అధ్యక్ష రేసులో ఉండే నేతలకు ఎమ్మెల్సీ, స్థానిక సంస్థల ఎన్నికలు అగ్నిపరీక్షగా మారాయి.సార్వత్రిక ఎన్నికల తర్వాత తెలంగాణ బీజేపీ నేతలకు టార్గెట్ ఫిక్స్ చేసింది హైకమాండ్. త్వరలో జరగనున్న మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించాలని, దీని లక్ష్యంగా ఇప్పటి నుంచే అడుగులు వేయాలని నేతలకు సంకేతాలు వెళ్లాయి.బీజేపీ పార్టీ ఆఫీసులో ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్, అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ముఖ్యనేతలు, వివిధ మోర్చాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల నేతలు హాజరయ్యారు.ఎమ్మెల్సీ ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికలపై బీజేపీ దృష్టి సారించింది. సభ్యత్వం నమోదు, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై ఆందోళన చేయాలని భావించింది. ఎమ్మెల్సీ ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికలు, ఆందోళన కార్యక్రమాలపై కమిటీ నేతలతో చర్చించారు.రెండు లేదా మూడు రోజుల్లో ఎమ్మెల్సీ అభ్యర్థులను ప్రకటిస్తామని వెల్లడించారు సునీల్ బన్సల్. ఎమ్మెల్సీ ఎన్నికల కమిటీలో ఎంపీ ధర్మపురి అరవింద్, ఎమ్మెల్యే పాల్వాయి హరీష్, ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావు, ప్రదీప్ కుమార్, కాసం వెంకటేశ్వర్లు ఉన్నారు.ఇదే సమయంలో అటు స్థానిక సంస్థల ఎన్నికలపై ఫోకస్ చేసింది. అనుసరించాల్సిన వ్యూహం సంబంధిత కమిటీలతో సమావేశమయ్యారు కిషన్ రెడ్డి, సునీల్ బన్సల్. ఉమ్మడి జిల్లాల ఇంఛార్జ్ లు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ముఖ్యనేతలు హాజరయ్యారు.ఎంపీలు ఈటెల రాజేందర్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యేలు కాటిపల్లి వెంటక రమణరెడ్డి, పైడి రాకేష్ రెడ్డి, చింతల రామచంద్రారెడ్డి, బూర నర్సయ్యగౌడ్, ఆరూరి రమేష్, వినోద్ రావు, బంగారు శృతి ఈ కమిటీలో కీలక నేతలు.ఈ రెండు ఎన్నికల్లో పార్టీని సక్సెస్‌గా నడిపిన నేతలకు పదవులు ఇవ్వడం ఖాయమనే చర్చ కమలనాథుల్లో జరుగుతోంది. పార్టీని బలోపేతం చేయడమేకాదు, తెలంగాణ బీజేపీ అధ్యక్షులు ఎవరనేది కూడా తేలిపోనుంది. లోక్‌సభ ఎన్నికల తర్వాత తెలంగాణ కాషాయ దళంలో కొంత స్తబ్ధత కనిపించింది. సభ్యత్వ నమోదుపై పార్టీ దృష్టి పెట్టడంతో.. మిగతా కార్యక్రమాలపై పెద్దగా ఫోకస్ చేయలేకపోయారట. నేతల మధ్య సమన్వయ లోపంతో క్యాడర్‌లో గందరగోళ పరిస్థితులు నెలకున్నాయనే వార్తలు వినిపించాయి. ఈ నేపథ్యంలో జాతీయ అధినాయకత్వం.. తెలంగాణ బీజేపీలో నెలకొన్న అయోమయ పరిస్థితులకు ఫుల్ స్టాఫ్ పెట్టాలని నిర్ణయం తీసుకుందట. బీజేపీ రాష్ట్ర సంస్థాగత ఇన్‌ఛార్జ్ సునీల్ బన్సల్.. రెండురోజుల పాటు తెలంగాణలో పర్యటించారు. పార్టీలో జరుగుతున్న పరిణామాలు, నేతల మధ్య సమన్వయంపై విడివిడిగా నేతలతో భేటీ అయ్యారు. ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలకు మధ్య గ్యాప్ ఎందుకొచ్చిందనే అంశాలపై బన్సల్ ఆరా తీసినట్లు సమాచారం.తమ నియోజకవర్గాల్లో పార్టీ నేతల తీరుతో ఎదురవుతున్న ఇబ్బందులను సునీల్ బన్సల్‌కు పార్టీ నేతలు, శ్రేణులు చెప్పుకున్నారట. వారంతా సమస్యలను బన్సల్ దృష్టికి తీసుకెళ్లారనే వార్తలు గుప్పుమంటున్నాయి. పార్టీ సిద్ధాంతం తెలిసిన వారిమని.. సీనియర్ అనే భావంతో కొందరు. కొత్తవారిని పార్టీలో తక్కువ చేసి చూస్తున్నారంటూ బన్సల్‌కు ఫిర్యాదు చేసినట్లు టాక్ నడుస్తోంది. సభ్యత్వ నమోదు జరుగుతున్న తీరుపైనా ప్రజాప్రతినిధులను.. పార్టీ రాష్ట్ర ఇంఛార్జ్ అడిగి తెలుసుకున్నారట. పార్టీ అంతర్గత వ్యవహారాలను మీడియా ముందు ఎవరూ ప్రస్తావించవద్దని.. సునీల్ బన్సల్ తెలంగాణ నేతలకు కఠినంగానే చెప్పినట్లు సమాచారం.మొత్తానికి తెలంగాణ బీజేపీ నేతలకు హైకమాండ్ బిగ్ టాస్క్ ఇచ్చినట్టేనని అంటున్నారు.

# గులాబీ నేతలకు ఉచ్చు బిగుస్తోందా...

కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్, ధరణి లాంటి.. 8 నుంచి 10 శాఖల్లో కుంభకోణాలు జరిగాయని.. అవినీతికి, కుంభకోణాలకు పాల్పడ్డ వారిపై చర్యలకు రంగం సిద్ధమైందని.. అందులో ముఖ్యమైన నాయకులు ఉన్నారని అన్నారు.వారిని అరెస్ట్ చేయాలా.. జీవిత కాలం జైల్లో పెట్టాలా అనేది చట్టం చూసుకుంటుందని.. వారి ఆస్తుల రికవరీ కూడా చట్టమే చూసుకుంటుందని పొంగులేటి ఘాటు వ్యాఖ్యలు చేశారు. దీపావళి లోపు పేలుతుందని అన్నా.. ఆయన మాటలే థౌజండ్ వాలా రేంజ్ రీసౌండ్ ఇస్తున్నాయ్. దీంతో తెలంగాణలో అసలేం జరిగింది.. ఏం జరగబోతుందన్న ఆసక్తి ప్రతీ ఒక్కరిలో కనిపిస్తోంది. బీఆర్ఎస్ సర్కార్ హయాంలో జరిగిన అవకతవకలేంటి.. అందులో ఎవరెవరికి భాగం ఉంది.. ఏ శాఖలో ఎంతమేర అక్రమాలు జరిగాయ్.. పొంగులేటి వ్యాఖ్యల తర్వాత జరుగుతున్న చర్చ ఇదే. కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ ఎత్తున అవివీతి జరిగిందని అధికారంలోకి రాకముందు నుంచి ఆరోపిస్తూ వస్తున్న కాంగ్రెస్.. పవర్‌లోకి రాగానే దానిపై రిటైర్డ్ న్యాయమూర్తితో విచారణకు ఆదేశించింది. కాళేశ్వరంపై విచారణ జరిపిన జస్టిస్ పీసీ ఘోష్.. తుది నివేదికను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. మొదటి దఫా బీఆర్ఎస్ సర్కార్‌లో.. హరీశ్ రావు ఇరిగేషన్ శాఖ మంత్రిగా పనిచేయగా, రెండోసారి దఫా ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ స్వయంగా పర్యవేక్షించారు.పీసీ ఘోష్ విచారణలో సంచలన విషయాలు బయటకు వచ్చినట్లు తెలుస్తోంది. తమకేం తెలియదని.. సీఎంగా ఉన్న కేసీఆర్ ఆదేశాలను పాటించామని ఇంజనీర్లు, అధికారులు చెప్పినట్లుగా తెలుస్తోంది. దీంతో కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి, అవకతవకలపై.. హరీశ్ రావుతో పాటు.. కేసీఆర్‌పై కూడా కేసులు నమోదు చేసే అవకాశం లేకపోలేదన్న గుసగుసలు వినిపిస్తున్నాయ్.అటు విద్యుత్ కొనుగోళ్లలోనూ బీఆర్ఎస్ హయాంలో భారీగా అవినీతి జరిగిందని భావించిన కాంగ్రెస్ సర్కార్.. దీనిపైన కూడా విచారణ జరిపించింది. జస్టిస్ నర్సింహా రెడ్డి.. ఆ తర్వాత సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ మదన్ బీ లోకూర్‌ను విచారణ కమిషన్ చైర్మన్‌గా నియమించింది. ఛత్తీస్‌గఢ్ నుంచి జరిపిన విద్యుత్ కొనుగోళ్లలో పెద్దఎత్తున అవకతవకలు జరిగాయని కాంగ్రెస్ ఆరోపిస్తూ వస్తోంది. ఐతే విచారణలో భారీ అక్రమాలు బయటపడ్డాయని ప్రభుత్వ వర్గాల్లో అంతర్గతంగా చర్చ జరుగుతున్నట్లు తెలుస్తోంది. విద్యుత్ కొనుగోళ్ల వ్యవహారంపై తుది నివేదిక వస్తే.. తర్వాత అడుగులు పడే చాన్స్ ఉంది. అప్పుడు సీఎంగా ఉన్న కేసీఆరే విద్యుత్ శాఖను పర్యవేక్షించారు. దీంతో ఆయనపై చర్యలు తప్పవా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయ్.ఇక ధరణి పోర్టల్‌ను తీసుకొచ్చిన బీఆర్ఎస్ సర్కార్.. రాష్ట్రంలో భూములను పెద్దఎత్తున అన్యాక్రాంతం చేసినట్లు ఆరోపణలు ఉన్నాయ్. అసైన్డ్, దేవాలయ భూములు, భూదాన్ భూములతో పాటు.. ప్రభుత్వ భూములను వేల ఎకరాలను బీఆర్ఎస్ ప్రభుత్వంలోని పెద్దలు అన్యాక్రాంతం చేశారని%గొ% దానికి సంబంధించిన ఆధారాలు ఉన్నాయని కాంగ్రెస్ పెద్దలు చెప్తున్నారు. మొదటిసారి బీఆర్ఎస్ ప్రభుత్వంలో మహమూద్ అలీ రెవెన్యూ శాఖకు మంత్రిగా ఉండగా.. రెండవ దఫా సర్కార్‌లో సీఎం కేసీఆరే రెవెన్యూ శాఖకు మంత్రిగా ఉన్నారు. దీంతో ధరణి అక్రమాల్లో మహమూద్ అలీ, కేసీఆర్‌పై కేసులు నమోదు చేస్తారన్న ప్రచారం జరుగుతోంది.గొర్రెల పంపిణీలోనూ పెద్ద ఎత్తున అక్రమాలు.. కేసీఆర్‌తో పాటు కేటీఆర్, హరీశ్ పై కేసులు?ఇక బీఆర్ఎస్ సర్కార్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన గొర్రెల పంపిణీలోనూ పెద్దఎత్తున అక్రమాలు జరిగాయని.. ఇప్పటికే విచారణలో తేలింది. అప్పుడు పశు సంవర్ధక శాఖ మంత్రిగా పనిచేసిన తలసాని శ్రీనివాస్ యాదవ్ హయాంలోనే గొర్రెల పంపిణీలో అవినీతి జరిగిందని తేలింది. దీంతో ఆయనపై కేసులు నమోదయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది.ఇక ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం పెద్ద ఎత్తున సంచలనం రేపింది. చట్టాలను ఉల్లంఘించి, నిబంధనలకు విరుద్ధంగా.. అప్పటి ప్రతిపక్ష పార్టీ నేతలు.. సినీ, వ్యాపార, రియల్ ఎస్టేట్ ప్రముఖుల ఫోన్లు ట్యాపింగ్ చేశారన్న అంశంపై విచారణ ఫైనల్ స్టేజీకి వచ్చింది. ఫోన్ ట్యాపింగ్‌తో బ్లాక్ మెయిల్ చేసి%గొ% వేల కోట్ల రూపాయలు కొల్లగొట్టారని కాంగ్రెస్ సర్కార్ ఆరోపిస్తోంది. దీనికి సంబందించిన విచారణ కూడా తుదిదశకు చేరుకుంది. ఈ వ్యవహారంలో మాజీ సీఎం కేసీఆర్‌తో పాటు.. మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావుకు సంబంధం ఉందన్న ప్రచారం జరుగుతోంది. దీంతో కాంగ్రెస్ సర్కార్ నిర్ణయం ఎలా ఉండబోతుందన్నది ఆసక్తి రేపుతోంది.ఇక హైదరాబాద్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఫార్ములా కారు రేసులోనూ భారీ ఎత్తున అక్రమాలు జరిగాయని తెలుస్తోంది. ఇప్పటికే దీనిపై విచారణ జరిపిన తెలంగాణ ప్రభుత్వం.. ఈ అవినీతిలో మాజీ మంత్రి కేటీఆర్ ప్రమేయం ఉందని భావిస్తోందట. ఫార్ములా కారు రేసు కుంభకోణంపై అవసరమైతే ఈడీ విచారణకు కూడా ఆదేశించే యోచనలో రేవంత్ సర్కార్ ఉన్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంలో అక్రమాలు నిరూపితం అయితే.. కేటీఆర్‌కు చిక్కులు తప్పవన్న చర్చ జరుగుతోంది. ఇవే కాకుండా దళితబంధులో అక్రమాలు, సచివాలయ నిర్మాణంలో అవినీతి.. సచివాలయానికి కొనుగోలు చేసిన కంప్యూటర్లలో అక్రమాలు లాంటి మరికొన్ని అంశాల్లోనూ తెలంగాణ సర్కార్ విచారణ ముమ్మరం చేస్తోంది.ఇలా ఒక్కొక్కటిగా విచారణ పూర్తి చేసి.. అందుకు బాధ్యులైన బీఆర్ఎస్ ముఖ్య నేతలపై కేసులు నమోదు చేసి.. వరుసగా అరెస్ట్ చేస్తారన్న ప్రచారం ఊపందుకుంది. ఐతే అటు పొంగులేటి వ్యాఖ్యలపై కేటీఆర్ స్ట్రాంగ్‌గా కౌంటర్ ఇచ్చారు. ఎలాంటి బాంబులకు భయపడేది లేదని.. పొంగులేటి బాంబులు తుస్సే అంటూ సెటైర్లు వేశారు. మరి ఏది నిజం.. ఏం జరగబోతోంది.. విచారణలో తేలిందేంటి.. కాంగ్రెస్ సర్కార్ సర్కార్ ఏం చేయబోతోంది. అరెస్టుల పర్వం మొదలైతే.. ముందుగా జైలుకు వెళ్లేది ఎవరు.. ఏయే కుంభకోణంలో ఎవరెవరు ఇరుక్కుంటారన్న చర్చ.. ఇటు పొలిటికల్ సర్కిల్స్‌తో పాటు.. సామాన్య జనాల్లోనూ ఆసక్తి రేపుతోంది.

## రాష్ట్రస్థాయి డ్యాన్స్ పాటల పోటీలు

### పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే దొంతి



అక్షర విజేత నర్సంపేట

నవంబర్ 9 ,10 వ తేదీలలో అనగా శనివారం, ఆదివారం రోజులలో విద్యార్థిని విద్యార్థులలో ఉన్న ప్రతిభను బయటకు తీయడం కోసం ఈ పోటీలను నిర్వహించడం జరుగుతుంది అని,నిర్వాహకులు డ్యాన్స్ మాస్టర్ సందీప్ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గీతాంజలి విద్యాసంస్థల అధినేత వేములపల్లి సుబ్బారావు,నర్సంపేట్ బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు.తోకల శ్రీనివాస్ రెడ్డి, దుగ్గొండి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్ రెడ్డి ,పాల్వాయి రవి,జిల్లా యువజన నాయకులు నరేష్ డైరెక్టర్లు గిరగాని రాహుల్ శ్రీరామ్ కిరణ్ ప్రిన్సిపల్స్ గూడూరు ప్రవీణ్ కుమార్, కొత్తపల్లి ప్రవీణ్ కుమార్, సురేందర్ రచయిత గాయకులు నెల్లుట్ల సుమన్ తదితరుల ఆధ్వర్యంలో ఓరుగల్లు బాలోత్సవం 2024 పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సుబ్బారావు సార్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని ఈ భారత భవిష్యత్తు నిర్ణయించేది యువతరం మీదనే ఆధారపడి ఉంటుందని వారి యొక్క ప్రతిభ పాటవాలు మానసిక దృఢత్వం మరియు పిల్లల్లో పోటీ తత్వం పెరగడం కోసం ఇలాంటి పోటీలను నిర్వహించడం చాలా మంచి విషయమని, శారీరక దృఢత్వంతో పాటు, చదువుతోపాటు, కళలో, అన్ని రంగలల్లో ముందుకు రావాలని ఆకాంక్షిస్తూ ఈ కార్యక్రమాన్నికి రాష్ట్రం నలుమూలలో ఉన్నటువంటి పిల్లలు అందరూ పాల్గొని మీ టాలెంట్ నిరూపించుకోవాలని తెలియజేయడం జరిగింది. డాన్స్ మాస్టర్ సందీప్ మాట్లాడుతూ నవంబర్ 9 ,10 తేదీలలో మహేశ్వరం రామవరం దగ్గర ఉన్న శివాని పబ్లిక్ స్కూల్, గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్ లో ఈ పోటీ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ప్రతి కళా రూపానికి మొదటి ద్వితీయ ,తృతీయ బహుమతులు ఉంటాయని ప్రైజ్ మనీ కూడా ఉంటుంది అని తెలియజేయడం జరిగింది. కాబట్టి అందరు కూడా నవంబర్ 7 లోపు ఎంట్రీ ఫీజులు చెల్లించి ఈ కాంపిటీషన్లో మీ పేరు నమోదు చేసుకోవాలని పూర్తి వివరాల కోసం ఈ నెంబర్ సంప్రదించగలరు .. 9849 352263 అని తెలియజేశారు

## జర్నలిస్టుల హక్కుల సాధనే టీయుడబ్ల్యూజే (ఐజేయు) లక్ష్యం

అక్షర విజేత:రఘునాథపల్లి

జర్నలిస్టుల హక్కుల సాధనలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) ముందుండి పోరాడుతుందని జర్నలిస్టుల సంక్షేమం, ఇండ్ల స్థలాలు కల్పించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తుందని టియుడబ్ల్యూజే (ఐజేయు) జనగామ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ దస్తగిరి, జిల్లా కమిటీ సభ్యులు రాసమల్ల రాజు అన్నారు. శనివారం రఘునాథపల్లి మండల కేంద్రంలో జర్నలిస్టులకు సంక్షేమ, ఇండ్ల స్థలాల కోసం ప్రభుత్వానికి దరఖాస్తులను చేసుకునే ప్రక్రియను లాంచనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల సాధనలో టియుడబ్ల్యూజే (ఐజేయు) నిరంతరం కృషి చేస్తుందని చెప్పారు. గ్రామీణ ప్రాంత విలేకరులకు అక్రిడేషన్లు, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం తదితర సౌకర్యాలు టీయూడబ్ల్యూజే (ఐజేయు) కృషితోనే సాధ్యమైనట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమం పట్ల సానుకూలతగా ఉందని, ఈమేరకు త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని, ఆసమ్మేళనంలో జర్నలిస్టులకు ఇండ్లు, ఇళ్లస్థలాలు కేటాయించడానికి, సమస్యలకు పరిష్కారం లభిస్తుందని చెప్పారు. ఇందుకోసం ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యాచరణ చేపట్టడం జరిగిందని చెప్పారు. సీఎంతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడానికి ముందుగా మండల, పట్టణాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు ఇండ్ల స్థలాలు, సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం దరఖాస్తులు సమర్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో రఘునాథపల్లి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఆకుల మహేష్, ప్రధాన కార్యదర్శి కందుల అనిల్ కుమార్, కోశాధికారి కొన్నే సతీష్, సీనియర్ జర్నలిస్టులు పుల్ల రవి, బంద రవీందర్, మోదుగు శ్రీనివాస్, సుంకరి శ్రీనివాస్, ఇమ్మాడిశెట్టి శివరాం, రాసమల్ల మల్లేష్, బొల్లం రంజిత్, చెరుకు జగన్ తదితరులు పాల్గొన్నారు.



# చలో ధర్మసమాజ్ హైదరాబాద్

- మొదటి సమ్మేళనం కరపత్రాల ఆవిష్కరణ
- డి.ఎస్.పి మండల అధ్యక్షులు చంద్రశేఖర్ మహారాజ్

**అక్షరవిజేత,చారకొండ:**



చారకొండ మండల కేంద్రంలో శనివారం ధర్మ సమాజ పార్టీ మొదటి సమ్మేళన కరపత్రాలను ధర్మ సమాజ పార్టీ మండల అధ్యక్షులు చంద్రశేఖర్ మహారాజ్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.అధ్యక్షులు మాట్లాడుతూ ధర్మ సమాజ్ పార్టీ ఆవిర్భవించి ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా నవంబర్ 3వ తేదీన హైదరాబాదులోని ఆదిభట్ల ప్రాంతంలో ఆవిర్భావ దినోత్సవం జరుపుకుంటున్నామని,ఈ కార్యక్రమానికి 5వేల మంది కార్యకర్తలు హాజరవుతున్నారని అన్నారు.సమావేశానికి బీసీ,ఎస్సీ,ఎస్టీ,డి ఎఫ్ సి,క్రిస్టియన్,మైనార్టీ ప్రజలు,కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.తెలంగాణ రాష్ట్రంలో నిరంకశుత్వ రెడ్డిపాలనా కాంగ్రెస్ పార్టీ కొనసాగిస్తుందని, దేశంలో మతోన్మాద బిజెపి పార్టీ మత విద్వేషాలని పెంచి పోషిస్తూ దేశ ప్రజలను, అజ్ఞానంలో,మూఢత్వంలో,ముంచుతున్న పార్టీ బిజెపి పార్టీ. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు బిఎస్ఎన్ఎల్ రైల్వే లాంటి సమస్యలను ప్రైవేటీకరణ చేయడానికి కార్యాచరణ చేపడుతు కేంద్ర ప్రభుత్వ సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం 2 కోట్ల ఉద్యోగాలు భర్తీ చేయకుండా బిజెపి ప్రభుత్వం కాలయాపన చేస్తుంది.తెలంగాణ లో 10 గత సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం దోపిడీ చేసిందని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ఆగడాలను నిలదీయలేక బిఆర్ఎస్ కొట్టుమిట్టాలతుందని,ప్రజా సమస్యలపై నిత్యం తెలంగాణ గడ్డపై పోరాడుతున్న ఏకైక పార్టీ ధర్మ సమాజ్ పార్టీని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు నాగార్జున,వెంకటేష్, మల్లేష్,కొండల్, మల్లేష్,అయోధ్య,ఆంజనేయులు,రాములు, మల్లికార్జున్,శంకర్,రవి పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగు పై అధికారుల శిక్షణ కార్యక్రమం



**అక్షర విజేత సిద్దిపేట**

జిల్లాలో ఆయిల్ పామ్ సాగుకు రైతుల గుర్తింపు, మొక్కలు నాటడం, ఎరువుల యాజమాన్యం, వ్యాధి తెగుళ్ల నివారణ, అంతర్ పంట సాగు మరియు పంటకోత పద్దతులపై అధికారులకు జిల్లా కలెక్టర్ మనుచౌదరి దిశానిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు ఆయిల్ పామ్ సాగుకు సంబంధించి రైతులకు అవగాహన కల్పించడంతో పాటు ప్రభుత్వం ద్వారా వారికి కల్పిస్తున్న సబ్సిడీ మరియు డిఆర్డిఓ ద్వారా అందించే ప్రోత్సాహం గురించి సంపూర్ణ సమాచారాన్ని మొదటగా అధికారులు అవగతం చేసుకోవాలని, అనంతరం రైతు సాగు సమస్యలను పరిష్కరించడం తో పాటు అభివృద్ధి దిశగా కృషి చేయాలన్నారు. ఇకపై ప్రతి నెల మండలంలోని వ్యవసాయ, ఉద్యాన, ఆయిల్ ఫెడ్ సిబ్బంది సమిష్టిగా షెడ్యూల్ ను రూపొందించుకొని దాని ప్రకారం రైతుల వద్దకు వెళ్లడం, ఆయిల్ పామ్ సాగుకు వారిని ప్రోత్సహించడం, రైతువేదికలలో అవగాహన సదస్సులను నిర్వహించడం వంటి కార్యక్రమాలు రూపొందించాలని తెలిపారు.సాగులో రైతులు ఎదుర్కొనే ఇబ్బందులను గురించి వారిద్వారా తెలుసుకోని ఎప్పటికప్పుడు వాటిని మీ రికార్డులలో నమోదు చేసుకొని పై అధికారులకు పంపించాలని ఆదేశించారు. జిల్లాలో వ్యవసాయ, ఉద్యాన మరియు ఆయిల్ ఫెడ్ శాఖల మండల అధికారులు సమన్వయంతో మండలాల్లో పర్యటించాలని, జిల్లాలోని ప్రతి నియోజక వర్గం వారీగా జిల్లా స్థాయి అధికారులతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో ఆయిల్ పామ్ సాగు పై రాష్ట్ర మంత్రి ప్రత్యేక దృష్టి సారించారని, వారి ఆలోచనలకు తగ్గట్టుగా అధికారులు కృషి చేయడం మాత్రమే కాకుండా బయట జిల్లాల నుండి ఆయిల్ పామ్ సాగు గురించి తెలుసుకోవడానికి మన జిల్లాకు వచ్చేలా సాగు అభివృద్ధిని ఆచరణలో సాధించి చూపించాలని ఆకాక్షించారు.ప్రగతిని సాదించడంలో అధికారులు ఖచ్చితంగా ఉండాలని, ఎవరైన నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు గుర్తించినట్లయితె వారిపై కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు.ఆయిల్ పామ్ తో పాటు అంతర్ పంట సాగు కూడా జరిగేలా చూడాలని వాటికి సంబంధించిన నివేధికను ప్రతి నెల పంపించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో చివరగా ప్రతి మండలం వారిగా టార్గెట్, అచ్చివ్ మెంట్, సాదించాల్సిన ప్రగతికి కావాల్సిన సమయం తదితర విషయాలను గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి జయదేవ్ ఆర్యా, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాధిక, ఉద్యానవన శాఖ అధికారి సువర్ణ, వ్యవసాయ శాస్త్రవేత్త సుబ్బారావు, వ్యవసాయ, ఉద్యాన, ఆయిల్ ఫెడ్ మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



## ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం

**అక్షర విజేత మామడ:**

ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కన్వీనర్ రంజిత్....శనివారం మామడ మండలం లోని పొన్కల్ గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ మరియు చట్టవిరుద్ధం అంటూ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.ఇందులో మాల సంఘం అధ్యక్షుడు గా కాల్వ అశోక్, ఉపాధ్యక్షుడు మెట్టు సుధాకర్,మెట్టు రమేష్,ప్రధాన కార్యదర్శి వడ్ల నరేష్,సంయుక్త కార్యదర్శి పటేల్ చంద్రశేఖర్,రాజశేఖర్,హరీష్, ద్యాగల రమేష్, విజయ్,బొడ్డు స్వామి, కాల్వ అడేళ్ళు,బొడ్డు శ్రీనివాస్ లను ఎన్నుకున్నారు. కార్యక్రమం లో జిల్లా నాయకులు బొడ్డు లక్ష్మణ్, డీ.గంగన్న, సంపెర్ల రత్నయ్య, రవీందర్, లింగన్న తదితరులు పాల్గొన్నారు.



## ద్విచక్ర వాహనం అదుపుతప్పి శ్రీను మృతి

**అక్షరవిజేత,చారకొండ:**



చారకొండ మండల కేంద్రానికి చెందిన కేశమోని శ్రీనివాస్ గౌడ్ వయసు 54 సంవత్సరాలు. శనివారం ఉదయం మండలంలోని శిరసనగండ్ల గ్రామానికి చెందిన ఒకరికి నాటు వైద్యం కట్లు కట్టడానికి వెళ్లి తిరిగి చారకొండకు వస్తుండగా శాంతిగూడెం సమీపంలో మూలమలుపు వద్ద బైకు అదుపుతప్పి బోల్తా పడింది.దీంతో శ్రీనివాసులు బైక్ హ్యాండిల్ కు ఉన్న లివర్ శ్రీనివాస్ గౌడ్ కు గొంతుకు కుడి పక్కన లోపలకి దిగడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.సిరిసనగండ్ల గ్రామానికి చెందిన ఓ వ్యక్తి చారకొండకు వస్తున్న సమయంలో కింద పడ్డ శ్రీనివాస్ గౌడ్ ను గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించి,100కు డయల్ చేయడంతో,చారగొండ పోలీసులకు సమాచారం అందడంతో సంఘటన స్థలానికి హెడ్ కానిస్టేబుల్ శ్రీశైలం సిబ్బంది వెళ్లి పరిశీలించారు.మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్య చంద్రమ్మ ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నారు.మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసే దర్యాప్తు జరుపుకున్నట్లు ఎస్ఐ శంషుద్దీన్ తెలిపారు.

## గాంధారి పల్లిలో వెటర్నరీ డాక్టర్ల నేతృత్వంలో 86 పశువులకు టీకాలు



**అక్షరవిజేత,పాపన్నపేట**

పాపన్నపేట మండలం గాంధారి పల్లి గ్రామంలో శనివారం 86 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీకా యొక్క రోగ నిరోధక శక్తి సామర్థ్యాన్ని పరీక్షించే నిమిత్తం టీకా ఇవ్వడానికి ముందుగానే సీరం( రక్తనమూనా) ను సేకరించారు.ఈ కార్యక్రమంలో పశు వ్యాధి నిర్ధారణ ప్రయోగశాల సంగారెడ్డి సహాయ సంచాలకులు డాక్టర్ పవన్ కుమార్, మండల పశువైద్యాధికారి డాక్టర్ సౌజన్య రెడ్డి, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ ఎం సతీష్ కుమార్, కాజా సలావుద్దీన్, శివాజీ సురేష్, భూపాల్ గౌడ్, సిబ్బంది యాదయ్య, బాలరాజ్, సయ్యద్, గోపాల మిత్ర షర్ఫుద్దీన్, గ్రామ రైతులు , పశుపోషకులు, తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ కమిషన్ సభ్యులుగా కాంగ్రెస్ పెద్ద పీట

### డిసిసి ఉపాధ్యక్షులు జూపల్లి వెంకటయ్య యాదవ్ హర్షం వ్యక్తం



**అక్షరవిజేత,చారకొండ:**

తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖ కమిషన్ సభ్యులుగా నియమితులైన డా,చారకొండ వెంకటేష్ ను శనివారం వారి నివాసంలో శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జూపల్లి వెంకటయ్య యాదవ్.తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని,తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ కమిషన్ సభ్యులుగా మా మిత్రుడు డాక్టర్ చారకొండ వెంకటేష్ ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలోజంగయ్య, రామస్వామి,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉచితంగా చేప పిల్లల పంపిణీ



**అక్షర విజేత సిద్దిపేట**

అన్ని వర్గాల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండలం శనిగరం ప్రాజెక్టులో శనివారం 100% సబ్సిడీపై మత్స్య కార్పొరేషన్ ఛైర్మన్ మెట్టు సాయికుమార్, సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరితో కలిసి చేప పిల్లను వదిలారు.వారితో సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కడెం లింగమూర్తి స్థానిక నాయకులు ఉన్నారు.



## పేద ప్రజల ఆరోగ్యం సంక్షేమమే కాంగ్రెస్ ప్రధాన లక్ష్యం



**అక్షర విజేత సిద్దిపేట**

పేదలకు వరం సీఎం సహాయ నిధి.శనివారం రోజు సిద్దిపేట క్యాంపు కార్యాలయంలో అనారోగ్యం తో భాద పడుతున్న సిద్దిపేట రూరల్ మండలం తొర్నాల గ్రామం కు చెందిన కొర్తి వాడ ధరణి వైద్య ఖర్చుల నిమిత్తం వారి తండ్రి శ్రీకాంత్ కి 19,000 రూపాయల చెక్కును అందచేశారు. ఈ సందర్బంగా పూజల హరికృష్ణ మాట్లాడుతూ పేదలకు వరం సీఎం సహాయ నిధి అని పేద ప్రజల ఆరోగ్యం గురించి అలోచించే ప్రభుత్వం అని నా దృష్టికి వచ్చిన ప్రతి ఎల్ ఓ సీ గాని సీఎం సహాయ నిధి చెక్కులు గాని మన జిల్లా ఇంచార్జి మంత్రి కొండా సురేఖ సహకారం తో భాధితులకు స్వల్ప వ్యవధి లోనే చెక్కులు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ బుచ్చి రెడ్డి.సందీప్ యాదవ్ అర్బన్ మండల అధ్యక్షులు బిక్షపతి రిక్కల మహేందర్ రెడ్డి నరహరి మాజీ సర్పంచ్ దేవయ్య అక్బర్ రషద్ అజమాత్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అమరులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలి



- ఉత్సవంగా పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు
- పట్టణ పురవీధుల గుండా అమరవీరులను స్మరించుకుంటూ కొనసాగిన సైకిల్ ర్యాలీ.
- గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి

**అక్షర విజేత గజ్వేల్ :**

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా శనివారం రోజు ఉదయం గజ్వేల్ పోలీస్ స్టేషన్ వద్ద గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి జెండా ఊపి సైకిల్ ర్యాలీని ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా గజ్వేల్ ఏసీపి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ అమరవీరుల సంస్మరణ దినోత్సవ వారోత్సవాల సందర్భంగా శనివారం రోజు సైకిల్ ర్యాలీని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సైకిల్ ర్యాలీ ముఖ్య ఉద్దేశం పోలీసు అమరవీరులు చేసిన త్యాగాలను ప్రజలకు తెలియజేయాలని సదుద్దేశంతో మరియు పోలీసులు చేసే కఠినతరమైన విధులను ప్రజలకు తెలియజేయాలని ఉద్దేశంతో నిర్వహించడం జరుగుతుందని. పోలీసు అమరవీరులను అనునిత్యం స్మరించుకుంటూ, నిరంతరం ప్రజలలో చిరస్మరణీయంగా ఉండటానికి నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలలో పోలీసుల సత్సంబంధాలను మెరుగుపరుచుకోవడానికి బాగా ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ సిఐ సైదా, అడిషనల్ సీఐ ముత్యంరాజు, ట్రాఫిక్ సిఐ మురళి, తొగుట సిఐ లతీఫ్, గజ్వేల్ రూరల్ సీఐ మహేందర్ రెడ్డి, మర్కూక్ ఎస్ఐ దామోదర్, కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్, గౌరారం ఎస్ఐ కరుణాకర్ రెడ్డి, జగదేవపూర్ ఎస్ఐ చంద్రమోహన్, మరియు పోలీస్ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## బాలుర ఎడ్యుకేషన్ హబ్‌లోని జూనియర్ కళాశాలలో పేరెంట్స్ టీచర్ల సమావేశం



**అక్షర విజేత గజ్వేల్**

గజ్వేల్ పట్టణంలోని స్థానిక బాలుర ఎడ్యుకేషన్ హబ్ లోని జూనియర్ కళాశాలలో శనివారం పేరెంట్స్-టీచర్ సమావేశం%బ% ఏర్పాటు చేయడం జరిగింది.వివిధ గ్రామాల నుండి పిల్లల తల్లిదండ్రులు ఈ సమావేశానికి హాజరు కావడం జరిగింది.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా,చదువు విషయంలో శ్రద్ధ తీసుకునేలాగా లెక్చరర్ లతో పాటుగా తల్లిదండ్రులు కూడా బాధ్యత తీసుకోవాల్సిందిగా కోరారు.అందరి ప్రోత్సాహంతో విద్యార్థులు మంచి ఫలితాలను సాధించే లాగా కృషి చేయాలని తల్లిదండ్రులకు సూచించారు.ఇట్టి సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ తో పాటు సీనియర్ ఆధ్యాపకులు వెంకటరమణ రాజిరెడ్డి,ప్రకాష్, అధ్యాపక బృందం,హాస్టల్ వార్డెన్ లు దేవిదాస్,కనకయ్య,100 మంది కి పైగా విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రికరీంనగర్ ఎమ్మెల్యే గంగులను పరామర్శించిన చాడ వెంకటరెడ్డి



**అక్షరవిజేత, కరీంనగర్:**

మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాతృమూర్తి లక్ష్మీ నర్సమ్మ ఇటీవల మృతి చెందడంతో శనివారం కరీంనగర్ లోని గంగుల ఇంటికి వెళ్లి లక్ష్మీ నర్సమ్మ చిత్ర పటానికి సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం గంగుల వెంకన్న, సుధాకర్ కమలాకర్ లను పరామర్శించారు.ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ కమలాకర్ తల్లిదండ్రులు గంగుల మల్లయ్య లక్ష్మీనర్సమ్మ ఎంతో కష్టపడి పైకి ఎదిగారని వెల్గటూరు మండలం పైడిపల్లి గ్రామానికి చెందిన వీరు ఆ గ్రామ అభివృద్ధి కోసం అక్కడి ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో లక్ష్మీనర్సమ్మ ప్రత్యక్ష ఎన్నికల్లో పాల్గొని నాడు ఆ గ్రామ సర్పంచ్ గా ఎన్నికై ప్రజలకు ఎంతో సేవ చేశారని అనంతరం కుటుంబ పోషణ పిల్లల భవిష్యత్తు కోసం కరీంనగర్ లో స్థిరపడ్డారని వారి కుమారులు వ్యాపార ప్రజా రంగాల్లో రాణించారంటే అందుకు లక్ష్మీనర్సమ్మ కృషి ఎంతో ఉందని కుమారుల ఎదుగుదలను చూసి ఎంతో సంతోషించేదని అలాంటి మాతృమూర్తి మరణం వారి కుటుంబానికి ఎంతో తీరని లోటు అని వారి మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తున్నట్లు వెంకటరెడ్డి తెలిపారు.నివాళులర్పించిన వారిలో సీపీఐ జిల్లా కార్యవర్గ కౌన్సిల్ సభ్యులు బోయిని అశోక్ పైడిపెల్లి రాజు బూడిద సదాశివ ఉన్నారు.

# పూర్తి శిథిలావస్తలో నూకలచింత వాడిక ప్రభుత్వ పాఠశాల



### ఏపిపి ఆధ్వర్యంలో మరమ్మతులు చేయించాలిరాజు గౌడ్

### పాఠశాల బలోపేతానకి గ్రామసభ

**అక్షరవిజేత,చారకొండ:**

పూర్తిగా శిఖలావస్తలో ఉన్న నూకల చింత వాడిక ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మరమ్మతు చేయించాలని ప్రధానోపాధ్యాయులు రాజు గౌడ్ కోరారు. శనివారం చారకొండ మండలం నూకల చింత వాడికా,తుర్కలపల్లి,సారబండతండా,తిమ్మాయిపల్లి ప్రభుత్వ పాఠశాలలను చారకొండ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు భగవాన్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా నూకల చింతవాడిక గ్రామంలో గ్రామసభ నిర్వహించడం జరిగింది.భగవాన్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్నదని,ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులను పంపించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య,ఉపాధ్యాయులు ఉన్నారని ప్రభుత్వ పాఠశాలలను కాపాడి భవిష్యత్ తరాలకు అందించాలని,తల్లిదండ్రులకు గ్రామంలోని యువకులకు సూచించడం జరిగింది.దీనికి స్పందించిన తల్లిదండ్రులు తప్పకుండా పాఠశాలకు తమ పిల్లలను పంపిస్తామని పాఠశాల పూర్తి శితిలావస్థలో ఉన్నదని తల్లిదండ్రులు తెలియజేశారు.తురకలపల్లి, సారబండ తండా,తిమ్మాయిపల్లి పాఠశాలను సందర్శించి ఎఫ్ ఎల్ ఎన్ లో భాగంగా విద్యార్థుల సామర్థ్యాలను,నైపుణ్యతను పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు గౌడ్ మాట్లాడుతూ పాఠశాల పూర్తి శితిలావస్థలో వున్నదని వర్షాలకు తరగతి గదులు పూర్తిగా కురుస్తున్నాయని,వర్షాలు వచ్చినప్పుడు విద్యార్థులను కూర్చోబెట్టడానికి వీలులేకుండా ఉన్నదని ప్రస్తుతం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆద్వర్యంలో జరుగుతున్న మరమ్మత్తులలో411 స్కూల్ ఉన్నాయని, ప్రస్తుతం ఈ పాఠశాలన చేర్పించగలరని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకి తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిఆర్పియాదయ్య, పాఠశాలఉపాధ్యాయులు,అంగన్వాడీ టీచర్ నార్య,విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామ యువకులు పాల్గొనడం జరిగింది.



## అయుధాలపై విద్యార్థులకు అవగాహన




**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:**

పోలీసు సంస్మరణ వారోత్సవాలలో భాగంగా శనివారం పెద్దశంకరంపేట పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ శంకర్ ఆధ్వర్యంలో ఓపెన్ హౌస్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆయుధాల పనితీరు, పోలీసుల విధులు, రికార్డులు, కమ్యూనికేషన్ సిస్టం, లాకప్, ఎఫ్ఐఆర్, డయల్-100 తదితర అంశాలపై ఎస్ఐ వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఆయుధాలు చట్టాలపై అవగాహన అవసరమన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుజ్జారి రవి విద్యార్థులకు 500 పై అవగాహన కలిగించినందున ఎస్ఐ మరియు సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సునిత, విట్టల్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# 60 గజాల్లో అక్రమ నిర్మాణాలు



- అక్రమ నిర్మాణాలపై పలుమార్లు ఫిర్యాధులు అందినా పట్టించుకోని అధికారులు
- అక్రమ నిర్మాణాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్న స్థానిక వాసులు

**అక్షర విజేత రాజేంద్రనగర్**

నార్సింగి మున్సిపల్ లో అక్రమ నిర్మాణాల జోరు రోజు రోజుకు పెరిగి పోతుంది...ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా అడ్డగోలు భవన కట్టడాలను చేపడుతున్నా నార్సింగి మున్సిపల్ అధికారులు పట్టిపట్టనట్టు వ్యవహాటిస్తున్నారు. మున్సిపల్ పరిధి 6 వ వార్డులో 60 గజాల స్థలంలో ఏకంగా 6 అంతస్థుల భవనం నిర్మిస్తున్నారని,అలాగే ఇదే భవనానికి పక్కనే అనుకుని 120 గజాల్లో అనుమతులకు మించి భవన నిర్మాణం జరిగింది,పైగా అనుమతులే లేని భవనానికి లిఫ్ట్ ను సైతం ఏర్పాటు చేశారని ఇలా నిబంధనలకు విరుద్దంగా భవన నిర్మాణాలు జరుగుతున్న నార్సింగి మున్సిపల్ అధికారులు పట్టి పట్టనట్టు వ్యవహారిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.అక్రమ నిర్మాణాలపై అధికారులకు పలు మార్లు సమాచారం అందించిన అలసత్వం వహిస్తూన్నారని అంటున్నారు.సామాన్య ప్రజలు చిన్న గూడు కట్టుకుంటే అక్కడకు చేరుకొని సవాలక్ష కారణాలను చూపుతూ వారి ఇండ్లను కూల్చేదాకా నిద్రపోరని విమర్శలు గుప్పిస్తున్నారు. సామాన్య ప్రజలకు ఒక నిబంధన బడా బాబులకు మరో నిభందన ఏమైనా ప్రభుత్వంలో ఉందా అని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఈ అక్రమ నిర్మాణాలను అడ్డుకుని చర్యలు చేపట్టాలని అక్కడి ప్రజలు అంటున్నారు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన సాయిరెడ్డి



**అక్షర విజేత గజ్వేల్ :**

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల కేంద్రంలో లింగని జైపాల్ మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ కుటుంబానికి అండగా ఉండి ప్రభుత్వం నుంచి రావలసిన పథకాలను కుటుంబానికి అందేలా చేస్తామని 5,000 రూపాయలు ఆర్థిక సహాయం అందచేశారు. వారితోపాటు సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు బబ్బూరి మల్లేష్ గౌడ్, మోర్సు లక్మరెడ్డి, సాయిరెడ్డి జితేందర్ రెడ్డి, మోర్సు శ్రీనివాస్ రెడ్డి, జైపాల్ రెడ్డి, సాయికుమార్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బాల్కొండ ఎమ్మెల్యే



**అక్షర విజేత, మోర్తాడ్ :**

బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండలంలోని పచ్చల్ నడ్కుడ గ్రామానికి చెందిన శంకర్ గౌడ్ కూతురు సాయి కృప ఇటీవల అకాల మరణం చెందింది. ఈ విషయమై స్థానిక నాయకులు కార్యకర్తల ద్వారా తెలుసుకున్న బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి శనివారం పచ్చల్ నడ్కుడ గ్రామంలో శంకర్ గౌడ్ కూతురు మరణించడం పట్ల వారి కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలియజేశారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. శంకర్ గౌడ్ కుటుంబ సభ్యులకు బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మనోధైర్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బీఎస్పీ సత్తా చాటుదాం

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంతటి నాగన్న**

**బహుజన సమాజ్ పార్టీ సన్నాహక సమావేశం**



**అక్షరవిజేత,చారకొండ:**

బీఎస్పీ కార్యకర్తలు సైనికులాగా పని చయాలి

బిఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంతటి నాగన్న కార్యకర్తలకుపిలుపునిచ్చారు.శనివారం నియోజకవర్గ స్థాయి బహుజన్ సమాజ్ పార్టీ సన్నాహా సమావేశం కల్వకుర్తి లో నియోజకవర్గ ఇన్చార్జ్ ఎట్టి ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంతటి నాగన్న పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీ పోటీకి సిద్ధం కావాలని, పార్టీ నాయకులకు ఆదేశాలు జారీచేశారు. స్థానిక ఎన్నికల్లో మన పార్టీ గెలుపు దిశగా అడుగులు వేయాలని,గత ప్రభుత్వం చేసిన తప్పులు ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని,కౌవులు రైతులకు 15 వేలు ఏమైంది, ప్రతి మహిళ కు 2 వేల5వందలుఏమైంది.రైతు బంధు ఏమైందిఅని ప్రభుత్వాన్ని ఎండగట్టారు. అదేవిధంగా కల్వకుర్తి నియోజకవర్గం అధ్యక్షులను జిల్లాఅధ్యక్షులుబోనాసిరాంచందర్

బహుజన్ సమాజ్ పార్టీ కల్వకుర్తి అసెంబ్లీ అధ్యక్షులు గా దన్నారం బాలునినియమించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంఛార్జి యోసేపు,బి ఎస్ పి సీనియర్ నాయకులు గడ్డమీదివెంకటయ్య,మండలఇంచార్జ్,అధ్యక్షులుకావలిమహేష్,రమేష్,అనిల్,మహేష్,ప్రవీణ్, డోక్కురాజు,రేణుకా,పారిజాతంతదితరులుపాల్గొన్నారు.

# విద్యావేత్త నరేందర్ రెడ్డిపై కాంగ్రెస్ పార్టీ నజర్

**- అధిష్టానం పిలుపు తో హుటాహుటిన ఢిల్లీకి పయనం.**
**- పలువురు ఢిల్లీ పెద్దలతో భేటీ అయ్యే అవకాశం.**
**- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ప్రచారం లో ముందు వరుసలో నరేందర్ రెడ్డి.**

**అక్షరవిజేత, కరీంనగర్:**

కోడ్ కూయక ముందే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై వాడి వేడి పెరిగిపోతుంది నోటిఫికేషన్ రాకముందే అధికార కాంగ్రెస్ పార్టీలో ఆసక్తికర చర్చ మొదలైంది అదృష్టం ఉంటే కోరుకున్న రాజకీయ పార్టీ నుంచి టికెట్ రావచ్చు అనుకుంటారు కొందరు కానీ అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ఇప్పటికే ప్రచారంలో ముందు వరుసలో దూసుకుపోతున్న ప్రముఖ విద్యావేత్త డాక్టర్ వి నరేందర్ రెడ్డిని సరైన వ్యక్తిగా భావించి ఢిల్లీ పెద్దల నుండి పిలుపు వచ్చినట్లు తెలిసింది నరేందర్ రెడ్డి గత కొన్ని నెలలుగా ప్రచారంలోకి దిగి తమదైన శైలిలో ప్రచారం చేపడుతూ ముందుకు దూసుకుపోతున్నారు దీంతో పట్టభద్రుల మండలి పోరులో కాంగ్రెస్ పార్టీ తరఫున ఆశావహులలో ముందు వరుసలో నిలిచారు ఎమ్మెల్సీ ఎన్నికలపై నజర్ వేసిన అధికార కాంగ్రెస్ పార్టీ పెద్దలు సీఎం రేవంత్ రెడ్డి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగే నిజామాబాద్ ఆదిలాబాద్ మెదక్ కరీంనగర్ జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీలో టికెట్ ఆశిస్తున్న వారిలో విద్యాసంస్థల అధినేతగా సామాజికవేత్తగా సంఘసంస్కర్తగా ప్రజాబలం కలిగిన నాయకుడిగా వి నరేందర్ రెడ్డి ముందు వరుసలో నిలవడంతో పార్టీ అధిష్టానం నజర్ ఆయన పై పడింది అంతేకాక నరేందర్ రెడ్డికి ఆయా జిల్లాల్లో పట్టభద్రుల నుంచి కూడా మద్దతు పెరుగుతుండటం



పట్టభద్రులను నమోదు చేయడంలో కూడా నరేందర్ రెడ్డి ముందు వరుసలో నిలవడం ఆయనకు కలిసి వచ్చిన అంశంగా భావిస్తున్నారు పలువురు ఆశావహులు పోటీ పడుతుండటంతో ఈసారి డాక్టర్లు విద్యావేత్తలు న్యాయవాదులు మేధావులు బరిలో ఉంటున్నట్లు ప్రకటించడంతో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను కాంగ్రెస్ అధిష్టానం ఎంతో ఛాలెంజ్ గా తీసుకొని గెలుపు గుర్రాన్ని బరిలో నిలపాలని భావిస్తుంది

కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీగా విద్యావేత్త నరేందర్ రెడ్డి అయితే సరైన వ్యక్తి అని భావిస్తున్నట్లుగా తెలిసింది అంతేకాకుండా ఇప్పటివరకు ఎమ్మెల్సీగా కొనసాగుతున్న కాంగ్రెస్ నేత తాటిపర్తి జీవన్ రెడ్డి పదవీకాలం 2025 మార్చి 29తో ముగియనుండడంతో అధిష్టానం ఈసారి కొత్త వ్యక్తికి అవకాశం ఇచ్చే అవకాశాలు మెండుగా ఉన్నట్లుగా ప్రచారం జరుగుతుంది ఇంకా ఆరు మాసాల సమయం ఉన్నప్పటికీ ప్రధాన రాజకీయ పార్టీలు ఇప్పటినుంచే ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటూ గెలుపు గుర్రాలపై దృష్టి సారించడముతో అక్టోబరులో గ్రాడ్యుయేట్ల నమోదు ప్రక్రియ ప్రారంభం కానుండడంతో ఇప్పటినుంచే ఆశావహులు సైతం ఎన్ రోల్ పై పోకస్ పెట్టడంతో పాటు టిక్కెట్టు కోసం కూడా పోటీ పడుతున్నారు కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థిగా సరైన వ్యక్తిగా భావించిన పార్టీ అధిష్టానం ఆల్ఫోర్స్ విద్యాధినేత వి నరేందర్ రెడ్డి అయితేనే సరైన వ్యక్తిగా భావించి ఆయనకు శనివారం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నుంచి పిలుపు రావడం ఆయన హుటాహుటిన హైదరాబాద్ కు బయలుదేరి వెళ్లడం చర్చనీయాంశమయింది

నరేందర్ రెడ్డికి రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థలు ఉండడం తన స్టూడెంట్స్ పట్టభద్రులు సుమారు 40 వేలకు పైగా ఉండి ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు సిద్ధంగా ఉండడం ఆయనకు కలిసి వచ్చే అంశం అందరికంటే ముందుగా నరేందర్ రెడ్డి ఎమ్మెల్సీ ప్రచార కార్యాలయాన్ని కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ లో ప్రారంభించడంతో పాటు ప్రచారంలో దూసుకుపోవడం ఏ పార్టీ వారు టికెట్ ఇచ్చిన ఇవ్వకపోయినా ఇండిపెండెంట్ గా నైనా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని ప్రకటించడంతో అధిష్టానం అలాంటి వ్యక్తిని ముందే పార్టీ టికెట్ ఇచ్చి ప్రకటిస్తే 100% విజయం సాధిస్తాడని నిర్ధారణకు వచ్చినట్లు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు

ఏది ఏమైనాప్పటికీ విద్యావేత్త నరేందర్ రెడ్డి కి శనివారం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సీఎం రేవంత్ రెడ్డి నుంచి పిలుపు రావడంతో ఆయన హుటాహుటిన హైదరాబాద్ కు వెళ్లడం ఆయన వర్గీయుల్లో టికెట్ నరేందర్ రెడ్డి కి వస్తుందన్న చర్చ మొదలైంది కచ్చితంగా నరేందర్ రెడ్డికి అధికార కాంగ్రెస్ పార్టీ టికెట్ వస్తుందన్న ప్రచారం విస్తృతంగా జరుగుతుంది ఒకవేళ ఆయనకు టికెట్ కనుక ఇచ్చినట్లయితే గెలుపు నల్లేరు మీద నడకే నని భారీ మెజారిటీతో గెలుపొందే అవకాశాలు మెండుగా ఉన్నాయని ఆయన అభిమానులు ఆయన పూర్వ విద్యార్థులు పట్టభద్రులు పలు విద్యాసంస్థల నిర్వాహకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# జి.ఎస్.పి ఆధ్వర్యంలో రైతులకు అవగాహన




**అక్షర విజేత, ఏర్గట్ల :**

ఏర్గట్ల మండలలోని తోర్తి గ్రామంలో శనివారం జి.ఎస్.పి కంపెనీ ఆధ్వర్యంలో మొక్కజొన్న పంటలో ప్రధాన సమస్య అయినటువంటి కత్తెర పురుగు, కాండం తొలిచుపురుగు నివారణపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జి.ఎస్.పి కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ ఆర్థర్ అనే మందు గుళికలు మొక్కజొన్న పంటలో ప్రధానమైన సమస్య అయినటువంటి కత్తెర పురుగు, కాండం తోలుచు పురుగును సమర్థవంతంగా అరికడుతుందని అన్నారు. ఈ సందర్భంగా కంపెనీ జోనల్ మేనేజర్ జీవన్ కుమార్ మాట్లాడుతూ మార్కెట్ లో దొరికే ఇతర పురుగు మందులతో పోలిస్తే ఇది చాలా రేట్లు తొందరగా పనిచేస్తుందని, ఎక్కువ రోజులు కత్తెర పురుగు సోకకుండా పంటకు రక్షణ కల్పిస్తుందని అన్నారు. రిజినల్ మేనేజర్ శ్రీనాథ్ మాట్లాడుతూ ఈ మందు ఎకరానికి 4 కేజీల చొప్పున ఎకరానికి రైతులు మొక్క జొన్న పంటలో వాడుకోవాలని అన్నారు. ఈ ఆర్థర్ అనే గుళికలను మొక్కజొన్న పంట సుడిలో వేయడం వలన కొన్ని నిమిషాల వ్యవధిలోనే పురుగు చనిపోవడం జరుగుతుందని, పంట కోతదశ వరకు పురుగు ఆశించకుండా రక్షణ ఇస్తుందని తెలిపారు. కంపెనీ తెర్రిటరీ మేనేజర్ ఆశన్న మాట్లాడుతూ రైతులు వ్యవసాయ క్షేత్రాలలో పురుగుమందులు వాడే సమయంలో చేతులకు గ్లౌజులు, ముఖానికి మాస్క్, పిచికారి అనంతరం చేతులను సబ్బుతో శుభ్రం చేసుకోవాలని, రైతులకు జాగ్రత్తలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో జి.ఎస్.పి కంపెనీ ప్రతినిధులు జోనల్ మేనేజర్ జీవన్ కుమార్, రీజినల్ మేనేజర్ శ్రీనాథ్, తెర్రిటరీ మేనేజర్ ఆశన్న రైతులు తదితరులు పాల్గొన్నారు.




# చేప పిల్లల పంపిణీలోను కోత విధించిన కాంగ్రెస్ ప్రభుత్వం

**బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి**



**అక్షర విజేత, మోర్తాడ్ :**

బాల్కొండ నియోజకవర్గం మెండోరా మండలములోని పోచంపాడు గ్రామ శివారులో గల శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు నాగపూర్ పాయింట్ వద్ద శనివారం మాజీమంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంగాపుత్రులకు ఉపాధికల్పించి, ఆర్థికంగా గంగాపుత్ర కార్మిక కుటుంబాల వారు ఆర్థికంగా అభివృద్ధిలో రాణించాలని సదుద్దేశంతో బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో, నిజామాబాద్ జిల్లాలో గల చెరువులు, కుంటలు, రిజర్వాయర్లలో తమ ప్రభుత్వ హయాంలో మొత్తం 4 కోట్ల 72 లక్షల చేప పిల్లలను గంగపుత్రుల సంక్షేమానికై చెరువులు, కుంటలలో, రిజర్వాయర్లలో చేప పిల్లలను ఉచితంగానే వదలడం జరిగిందన్నారు. అంతేకాకుండా గంగపుత్రుల కార్మిక కుటుంబాలు అభివృద్ధిలో ఆర్థికంగా రాధించాలన్న సదుద్దేశంతో తమ బిఆర్ఎస్ ప్రభుత్వం గంగపుత్రుల కార్మికులకు లేఫ్ట్ పిల్లల పంపిణీ చేయడం జరిగిందని, అంతేకాకుండా బాల్కొండ నియోజకవర్గంలో 262 చెరువులు, ఎస్సారెస్పీ రిజర్వాయర్ తో కలిపి 1కోటి 72 లక్షల చేప పిల్లలను, 69 లక్షల రొయ్యలపిల్లలను, గంగపుత్రుల గంగా పుత్రుల సంక్షేమానికై చెరువులలో కుంటలలో రిజర్వాయర్లలో వదిలినట్లు సంక్షేమానికై వదిలినట్లు బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి తెలిపారు. అదేవిధంగా బాల్కొండ నియోజకవర్గంలో తమ ప్రభుత్వ హయాంలో 740 టీవీఎస్ మోపెడ్ వాహనాలు, 3కోట్ల 70 లక్షలతో అందించామన్నారు. రాష్ట్రంలో హైదరాబాద్ మినహాయించి 100 నియోజకవర్గాల్లో 70వేల పైచిలుకు స్కూటీలు, అలాగే 2కోట్ల 24 లక్షలతో 43 ఆటోలు, ఒక డీసీఎం, గ్రామ గ్రామాన తిరిగి చేపలను గంగపుత్రులు అమ్ముకోవడానికి 11 మొబైల్ ఆవు లెట్స్, 400 పైచిలుకు చేప వలలనుగంగపుత్రులకు అందజేసినట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గంగాపుత్ర కార్మికుల అభివృద్ధిని, వృత్తిని దెబ్బతీసే విధంగా 2కోట్ల 20 లక్షల చేప పిల్లలను మాత్రమే విడుదల చేసి, గంగా పుత్రులను మోసం చేస్తుందని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం గంగా పుత్ర కార్మిక కుటుంబాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని, సబ్సిడి కింద చేప పిల్లలను అందించే వాటిలో రాష్ట్ర ప్రభుత్వం కోతలు విధించవద్దని విధించవద్దని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి కోరారు. నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, గంగపుత్ర కార్మికులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త జయపాల్ రెడ్డిపై ఎస్సీ,ఎస్టీ కమిషన్‌కు దళిత నేతల ఫిర్యాదు



## ఎమ్మెల్యే కవ్వంపల్లిపై మైత్రీ చానెల్ లో తప్పుడు కథనాలు

**అక్షరవిజేత, మానకొండూర్:**

మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బ తీసేలా తప్పుడు ఆరోపణలు చేస్తున్న కొత్త జయపాల్ రెడ్డితో పాటు అవాస్తవ కథనాలను ప్రసారం చేస్తున్న మైత్రీ ఛానెల్ పైన కఠిన చర్యలు తీసుకోవాలని మానకొండూర్ నియోజకవర్గానికి చెందిన దళిత సంఘాల నాయకులు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ ను కోరారు ఈ మేరకు శనివారం దళిత నాయకులు అలువాల కోటి సముద్రాల లక్ష్మణ్ రెడ్డిగాని రాజు కనుకం అశోక్ మచ్చ రాజేశం చెలిగంటి సంపత్ జేరిపోతుల రాజు జేడి శ్యామ్ పొన్నాల చిరంజీవి తదితరులు హైదరాబాద్ లో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను కలిసి ఫిర్యాదు చేశారు

ఇటీవల కొంతకాలంగా మానకొండూర్ ఎస్సీ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణపై పథకం ప్రకారం కొందరు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని వారు పేర్కొన్నారు కరీంనగర్ జిల్లా కేంద్రం నుంచి మైత్రీ ఛానెల్ ను నిర్వహిస్తున్న దాని యజమాని కొత్త జయపాల్ రెడ్డి మానకొండూర్ ఎమ్మెల్యే తో ఉన్న రాజకీయ పరమైన విభేదాలను దృష్టిలో పెట్టుకొని సొంత ఛానెల్ మైత్రీలో తప్పుడు కథనాలను ప్రసారం చేయిస్తున్నారని వారు పేర్కొన్నారు మానకొండూర్ నియోజకవర్గంలోనే కాకుండా బయటి జిల్లాల్లో జరిగిన సంఘటనలు సైతం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లికి ఆపాదిస్తూ వారి ప్రతిష్టను దెబ్బతీసేలా ఉద్దేశపూర్వకంగా తప్పుడు కథనాలను ప్రసారం చేస్తున్నారని వారు ఆరోపించారు ఎవరైనా తప్పుడు పనులు చేస్తే చట్టప్రకారం శిక్షణ అనుభవించాల్సిందేనని అది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలైనా ఇతర పార్టీలకు చెందిన వారైనా ఒకటేనని చట్టం తన పని తాను చేసుకు పోతుందని ఇందులో ఎవరి జోక్యం ఉండకూడదన్నారు అయితే ఇటీవల మానకొండూర్ నియోజకవర్గానికి చెందిన ఓ కార్యకర్త తప్పుడు పనికి పాల్పడి నట్టుగా ఆరోపణలు రాగా దాన్ని ఎమ్మెల్యేకు ఆపాదిస్తూ తప్పుడు కథనాలను మైత్రీ చానెల్ లో ప్రసారం చేశారని అలాగే వరంగల్ జిల్లాలో సీఐ రవికుమార్ అనైతిక చర్యలకు పాల్పడ్డారనే అభియోగంపై అక్కడి పోలీసు కేసు నమోదు చేసి విచారణ జరుపుతుండగా సదరు సీఐ రవికుమార్ తో మానకొండూర్ ఎమ్మెల్యేకు ఎటువంటి పరిచయం సంబంధాలు లేనప్పటికీ ఆయన చేసిన తప్పిదాన్ని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో ముడిపెట్టి మసిబూసి మారేడు కాయ చేసే ప్రయత్నం చేశారని వారు ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు ఈ విధమైన అవాస్తవాలను తప్పుడు కథనాలను మైత్రీ చానెల్ లో తప్పుడు కథనాలు ప్రసారం చేయడం వల్ల ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ గౌరవానికి ప్రతిష్టకు భంగం వాటిల్లుతోందని వారు పేర్కొన్నారు మానకొండూర్ నియోజకవర్గంలోని దళితుల అభ్యున్నతి కోసం డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ త్రికరణ శుద్ధిగా కృషి చేస్తున్నారని అందులో భాగంగా అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి చేకూరుస్తున్నారని దళిత నాయకులు పేర్కొన్నారు

విలువలకు కట్టుబడి ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను అవమానించే రీతిలో తప్పుడు ఆరోపణలు తప్పుడు కథనాలతో వారి ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నాలకు అడ్డుకట్ట వేయాలని వారు కోరారు మానకొండూర్ ఎమ్మెల్యే సత్యనారాయణపై బట్ట కాల్చి మీద వేసే చందంగా వ్యవహరిస్తూ ఉద్దేశపూర్వకంగా తప్పుడు ఆరోపణలు చేస్తున్న కొత్త జయపాల్ రెడ్డి పైన తప్పుడు కథనాలు ప్రసారం చేస్తున్న మైత్రీ ఛానెల్ పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు ఎస్సీ ఎస్టీ కమిషన్ ను కోరగా చైర్మన్ బక్కి వెంకటయ్య సానుకూలంగా స్పందించారు

ఈ వ్యవహారంపై విచారణ జరిపి బాధ్యులపై చర్య తీసుకుంటామని చైర్మన్ హామీ ఇచ్చినట్టు దళిత నాయకులు తెలిపారు.

# చొప్పదండి పురపాలక సర్వసభ్య సమావేశం




## 15వ ఆర్థిక సంఘం నిధులతో పనులకు ఏకగ్రీవ తీర్మానాలు

**అక్షరవిజేత,చొప్పదండి:**

చొప్పదండి మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ గుర్రం నీరజారెడ్డి, కమిషనర్ నాగరాజు ఆధ్వర్యంలో శనివారం సాధారణ సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో 15 ఆర్థిక సంఘం నిధులతో చేపట్టే పనులకు సంబంధించి కౌన్సిల్ సభ్యులు పలు అంశాలపై ఏకగ్రీవంగా తీర్మానించి ఆమోదించారు. అందులో భాగంగా పారిశుద్ధ్య పనులలో భాగంగా ఇంటింటికి చెత్త సేకరించుటకు పట్టణ ప్రజలకు పారిశుద్ధ్య సేవలను మెరుగుపరచుటకు స్వచ్ఛ ఆటోలు కొరత ఉన్నందున అంచనా వ్యయం 36 లక్షలతో నాలుగు ఆటోలు కొనుగోలు చేయుటకు, స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తా సమీపంలో పబ్లిక్ టాయిలెట్స్ మరియు ఎమ్మార్వో కార్యాలయం ముందర గల టాయిలెట్స్ అంచనా వ్యయం 2 లక్షలతో టాయిలెట్ సీట్స్, టైల్స్, లైట్స్, డోర్స్ అండ్ టాప్స్, రూఫ్, శానిటరీ ఇన్సురేటర్ ఇతర మేజర్ మైనర్ మరమ్మత్తులకు పనులు చేపట్టడం, 13 లక్షలతో పట్టణ సమీపంలోని డంపింగ్ యార్డ్ బయోమైనింగ్ మరియు ఎఫ్ ఎస్ టి పి ప్లాంట్ నిర్వహణ 35కేవి నాన్ డొమెస్టిక్ లోడుతో 63 కెవి డి టి ఆర్ విద్యుత్ సౌకర్యం కల్పించుట, డంపింగ్ యార్డ్ నందు గల డిఆర్సిసి షెడ్డు కు అంచనా వ్యయం 5 లక్షల తో ఎంఎస్ మెష్ ఆరు సీట్ల ఎత్తు 60 ఫీట్ల పొడవుతో ఫెన్సింగ్ ఏర్పాటుకు సంబంధించిన అంశంలపై తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# టపాకాయల దుకాణాదారులు అనుమతి తీసుకోవాలి

### ఇంచార్జీ సిపి సింధూశర్మ



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

దీపావళి పండుగ సందర్భంగా టపాకాయల దుకాణాదారులు తప్పకుండా సంబంధిత డివిజినల్ స్థాయి పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలని ఇంచార్జీ సిపి సింధూశర్మ వెల్లడించారు. దీపావళి పండుగ సందర్బంగా నిజామాబాద్ పోలీస్ కమీషనరేటు పరిధిలో తాత్కాలిక టపాకాయల దుకాణాలు నెలకొల్పేవారు వారివారి సంబంధిత పోలీస్ డివిజినల్ అధికారి కార్యాలయం నుండి ధరఖాస్తు చేసుకొని అనుమతి పొందాలన్నారు. దానికి సంబంధించిన ఇతర సమాచారం కోసం సంబంధిత డివిజినల్ స్థాయి అధికారిని సంప్రదించాలన్నారు. ఎవ్వరైన సంబంధిత పోలీస్ డివిజినల్ స్థాయి అధికారి నుండి అనుమతి లేకుండా టపాకాయల దుకాణాలను నెలకొల్పినట్లయితే వారిపై ఎక్స్ ప్లోజివ్ యాక్టు 1884, రూల్స్ 1933 సవరణ 2008 ప్రకారంగా కఠిన చర్యలు తీసుకొనబడునన్నారు. టపాకాయల దుకాణాదారులు తప్పక ఈ క్రింది నిబంధనలు పాటించాలన్నారు. టపాకాయల దుకాణాలు సంబందిత ఖాళీ ప్రదేశాలలో నెలకొల్పాలని, ఖాళీ ప్రదేశానికి సంబంధించిన ఎన్ఓసి సర్టిఫికేటు పొందపర్చాలని, ఒక క్లస్టర్ లో 50 షాపులకు మించరాదని, జనరద్దీగల ప్రదేశాలలో ఎలాంటి టపాకాయల షాపుల ఏర్పాటు చేయరాదు. అదేవిధంగా కళ్యాణ మండపాలలో సమావేశాల కేంద్రాలలో టపాకాయల దుకాణాలు నెలకొల్పరాదన్నారు. తాత్కాలిక టపాకాయల దుకాణాలలో ఫైర్ కు సంబంధించిన జాగ్రత్తలు తప్పక పాటించేవిధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దరఖాస్తు ఫారం పోలీస్ వెబ్ సైట్ %షఙఙ.అఆఅఓఝఘఝఝఎజూశశ్రీఅషెవ.ఆఅ% లో ఆన్ లైన్ లో పొందపర్చడం జరిగిందన్నారు. అట్టి దరఖాస్తు ఫారం డౌన్ లోడ్ చేసుకొని, పూర్తి వివరాలతో సంబంధిత ఏసీపీ కార్యాలయంలో ధరఖాస్తు చేసుకోవలెనన్నారు.

# డాక్టరేట్ అందుకున్న బట్టాపూర్ వాసి



**అక్షర విజేత ఏర్గట్ల**

బెంగళూరులో నిర్వహించిన గౌరవ డాక్టరేట్ అవార్డు కార్యక్రమంలో భాగంగా ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ అకాడమీ వారు సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో గౌరవ డాక్టరేట్ ని మండలంలోని కటకం శామంత్ కుమార్ బట్టపూర్ గ్రామ వాసికి శనివారం బహుకరించడం జరిగింది. నిజామాబాద్ జిల్లా డైరెక్టర్ కట్కం సామంత్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో చేస్తున్న సేవలను గుర్తించి, ఎస్.జె.డబ్ల్యూ.హెచ్.ఆర్.సి జాతీయ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ ఈ అవార్డు అందుకోవడానికి తగిన సూచనలు చేశారనీ అందుకు ముఖ్యతిథిగా హాజరు అయిన డాక్టర్ విజయ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలుపుకంటున్నానని, సౌత్ ఇండియా చైర్మన్ హనుమ గౌడ్ కుహృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ జాతీయ ప్రధాన కార్యదర్శి మామిడాల మనోహర్ మాట్లాడుతూ సమాజంలో ఇంకా ఎన్నో సేవలు చేయాలని ఈ డాక్టరేట్ సామంత్ కు రావడం చాలా ఆనందంగా ఉందనీ అందరికీ అందుబాటులో ఉండి సేవలు అందించాలని తెలపడం జరిగింది.

# పరామర్శించిన ముత్యాల సునీల్ కుమార్

**అక్షర విజేత, మోర్తాడ్ :**



బాల్కొండ నియోజకవర్గం ముప్కాల్ మండల కేంద్రానికి చెందిన గ్రామపంచాయతీ కార్మికుడు భోజన్నతల్లి అనారోగ్యంతో మరణించిన విషయాన్ని తెలుసుకొని శనివారం వారి కుటుంబాన్ని సందర్శించి బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నచికేత ఆవాసం ఆధ్వర్యంలో అనాధ పిల్లలకు అన్నదాన, దుస్తులు పంపిణీ




**అక్షర విజేత, మోర్తాడ్ :**

బాల్కొండ కిసాన్ నగర్ గ్రామంలో నచికేత ఆవాసం ఆధ్వర్యంలో మ్యాదరి అన్నపూర్ణమ్మ వర్ధంతి సందర్భంగా మ్యాదరి రాజన్న వారి కుటుంబ సభ్యులు అన్నపూర్ణమ్మ వర్ధంతినీ పురస్కరించుకుని అనాధ పిల్లలకు, భోజనాలు, పుస్తకాలు దుస్తులు, దుప్పట్లు, పెన్నులు, నోటుబుక్కులు మేదరి అన్నపూర్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు కొనసాగించడం ఆదర్శప్రాయులని, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ ప్రధాన కార్యదర్శి మామిడాల మనోహర్ కొనియాడారు. ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలని ఆయన పేర్కొన్నారు. విద్యార్థిని, విద్యార్థులు ఉన్నత స్థాయిలో రాణించి భవిష్యత్తులో ఇతరులకు ఆదర్శంగా నిల్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మేదరి అన్నపూర్ణమ్మ ట్రస్ట్ నిర్వాహకులు పుప్పల రాజేందర్, పిప్పిరి మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, అభిషేక్, వంశీ, వర్ధన్, చందు, చరణ్, ఆవాస నిర్వాహకులు కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన ముత్యాలసునీల్ కుమార్ రెడ్డి



**అక్షర విజేత, మోర్తాడ్ :**

బాల్కొండ నియోజకవర్గంలోని మెండోరా మండల కేంద్రంలో బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జీ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి శనివారం పర్యటించి పలు బాధిత కుటుంబాలను సందర్శించి పరామర్శించారు. మెండోరా మండలంలోని వెంచిర్యాల్ గ్రామానికి పెద్ద రాజేశ్వర్ వాళ్ల తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపాన్ని తెలియజేశారు. మెండోరా మండల కేంద్రానికి చెందిన గోవిందుల భూమయ్య అనారోగ్యంతో మరణించడం వల్ల వారి కుటుంబ సభ్యులను సందర్శించి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నేతన్న సబ్సిడీ పథకంలో భాగంగా తొలి విడతలో 37.49 కోట్లు విడుదల

### చేనేత చేయూత నిధుల విడుదలపై హర్షం వ్యక్తం చేసి పాలాభిషేకం చేసిన నేతన్నలు



**అక్షరవిజేత,చొప్పదండి:**

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లో చేనేతలకు చేయూత కింద నేతన్న సబ్సిడీ పథకం లో భాగంగా తొలి విడతలో రూపాయిలు 37.49 కోట్లు విడుదల మరియు నూలు రంగు రసాయనాలు కొనుగోలులో 40% రాయితీ ఇచ్చి మొత్తం రూపాయిలు 45 కోట్లు ఇచ్చిన సందర్భంగా చొప్పదండి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు ఆధ్వర్యంలో చేనేత సహకార సంఘం, పవర్ లూమ్ సంఘం మరియు చేనేత కార్మిక సంఘం నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ చొప్పదండి శాసన సభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం ల చిత్ర పటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంచారు. ఇట్టి కార్యక్రమం లో చేనేత సంఘం పవర్ లూమ్ సంఘం పద్మశాలి సంఘం నాయకులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి అండర్ 19, ఖోఖో క్రీడల పోటీలకు ఎంపికైన మోడల్ పాఠశాల విద్యార్థి

**అక్షర విజేత, మోర్తాడ్ :**



బాల్కొండ మండల కేంద్రంలో మోడల్ స్కూల్ ప్రభుత్వ పాఠశాలలో ఇంటర్ సిఈసి ద్వితీయ సంవత్సరం విద్య అభ్యసిస్తున్న బి.అపర్ణ అనే విద్యార్థిని రాష్ట్రస్థాయి అండర్ 19, ఖోఖో క్రీడలకు ఎంపికైందని బాల్కొండ మోడల్ స్కూల్ పిడి ముత్తన్న శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్ జిల్లా నందిపేట్ లో జరిగిన జిల్లా స్థాయి ఖోఖో జిల్లా స్థాయి క్రీడలలో అత్యుత్తమ ప్రతిభ కనబరచడంతో రాష్ట్రస్థాయి అండర్ 19, ఖోఖో క్రీడల పోటీలకు ఎంపికైందని ఆయన తెలిపారు. ఈనెల 28, 29, 30 తేదీలలో మహబూరబ్ నగర్ జిల్లాలో జరగబోయే క్రీడల పోటీలలో ప్రతిభ కనబరిచి రాణిస్తుందని, బాల్కొండ మోడల్ స్కూల్ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ప్రసాద్, పి.డి ముత్తన్న, ఉపాధ్యాయుల బృందం విద్యార్థిని అభినందించారు.

# తెలంగాణలో కార్పొరేట్ విద్యా వ్యవస్థను రద్దు చేయాలి

అక్షర విజేత, మోర్తాడ్ :



తెలంగాణలో ప్రైవేట్ స్కూల్స్, కళాశాలలో అత్యధికంగా ఫీజులు వసూలు చేస్తున్నటువంటి ప్రైవేట్ స్కూల్స్, కళాశాలపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్ మండల కేంద్రంలో గల శ్రీబాషిత హైస్కూల్లో ఉన్నటువంటి యజమాన్యం, ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని అశోక్ గౌడ్ డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నారని, పేరెంట్స్ తో ప్రిన్సిపాల్ అసభ్యకరంగా ప్రవర్తించడంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. అదేవిధంగా స్కూలు ఫీజులు అత్యధికంగా వసూలు చేయడం ఫీజులు కట్టలేని పక్షాన స్కూల్ విద్యార్థులను ఫీజులు అడగడం, స్కూలు ఫీజులు కడితేనే పరీక్షలు రాయిస్తామని వారిని వేధించి హాల్ టికెట్లు ఇవ్వకుండా వారి సహా విద్యార్థుల ముందు క్లాస్ రూమ్ బయట నిలబెట్టడం వారు అవమానకరంగా భావించి విద్యార్థులు మానసికంగా ఒత్తిడికి లోనవుతారని అబ్బగోని అశోక్ గౌడ్ ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లలో విద్యార్థులపై ఉపాధ్యాయులు సముచితంగా వ్యవహరిస్తూ ఒక గాడ్ ఫాదర్ లా ఉండాలని సూచించారు. విద్యార్థులకు ఏదైనా సమస్యవస్తే వెంటనే పరిష్కరించాలని తెలియజేశారు. గురుకులాల్లో ఉండే విద్యార్థులకు తల్లి తండ్రి గురువు మొత్తం ఉపాధ్యాయులదె బాధ్యత కాబట్టి వారు కూడా ఉపాధ్యాయులు, ప్రిన్సిపల్స్ పైనే ఆధారపడి ఉంటారు. కాబట్టి వారిని తమ సొంత పిల్లలుగా భావించి వారికీ వెన్నంటే ఉంటూ ప్రోత్సహిస్తూ కృషి చేయాలని, మానసికంగా ఒత్తిడికి గురికాకుండా చూసుకోవాలని తెలియజేశారు. తెలంగాణలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యావస్థను నిషేధించాలని దీనిపై విద్యాశాఖ మంత్రి స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు. ప్రైవేట్ స్కూళ్లపై అత్యధిక ఫీజులు వసూలు చేస్తున్న స్కూల్లో పై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్కూళ్లలో విద్యార్థుల సంఖ్య 30 మంది దాటితే సెక్షన్ అధనంగా పెంచాల్సిన అవసరం ఉందని కానీ శ్రీ భాషిత స్కూల్ తో పాటు మరికొన్ని స్కూళ్లలో నిజామాబాద్ జిల్లాలో సెక్షన్లు వేరే పెంచాల్సిన అవసరం ఉందని విద్యార్థులకు ఖచ్చితంగా అవేర్నెస్ ప్రోగ్రాములు నిర్వహించాలని మోటివేషన్ క్లాసెస్, ఎగ్జామ్ కోసము మానసికపరంగా ప్రిపేర్ చేయాలని తెలియజేశారు. తెలంగాణ జిల్లాలో కార్పొరేట్ విద్యా వ్యవస్థ రద్దు చేయాలని ఈ సందర్భంగా అబ్బగోని అశోక్ గౌడ్ తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# గంగులను పరామర్శించిన ఆది, కవ్వంపల్లి



అక్షరవిజేత, కరీంనగర్:

ఇటీవల మాతృవియోగానికి గురైన మాజీ మంత్రి కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ కుటుంబాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో కలిసి మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శనివారం పరామర్శించారు కరీంనగర్ లోని క్రిష్టియన్ కాలనీలోని కమలాకర్ నివాసానికి వెళ్లి దివంగత నర్సమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం కమలాకర్ తో పాటు అతని కుటుంబ సభ్యులతో మాట్లాడారు తల్లి మృతిపట్ల వారికి సంతాపం ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు గంగుల కుటుంబాన్ని పరామర్శించిన వారిలో జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షుడు పద్మాకర్ రావు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ పార్టీ నాయకులు ఒగ్గె దామోదర్ పులి కృష్ణ నందగిరి రవీంద్రచారి ఉప్పుగల్ల మల్లారెడ్డి ఊట్కూరి వెంకటరమణారెడ్డి గుడిసె అయిలయ్య యాదవ్ ఐరెడ్డి మహేందర్ రెడ్డి గోగూరి నర్సింహారెడ్డి డి శ్రీనివాస్ రావు పోలు రాము ఎస్ కొండల్ రెడ్డి మడుపు మోహన్ తదితరులు ఉన్నారు.

# టీయూవీసీని కలిసిన పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు పంచ రెడ్డి చరణ్

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

తెలంగాణ విశ్వవిద్యాలయ నూతన వీసీ యాదగిరి రావుని తెలంగాణ విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు పంచరెడ్డి చరణ్ మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం ఆయన చాంబర్ లో శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా విశ్వవిద్యాలయంలో నెలకొన్న సమస్యలను వీసి దృష్టికి తీసుకెళ్లారు. నూతనంగా బాలికల వసతిగృహం నిర్మించాలని అలాగే విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలని స్పోర్ట్స్ బోర్డ్ ను ఏర్పాటు చేయాలని అలాగే నూతన కోర్సులను ప్రవేశ పెట్టడంతో పాటు సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను కూడా ప్రారంభించాలన్నారు. అలాగే విశ్వవిద్యాలయంలో వివిధ శాఖలలో బోధన, బోధనేతర సిబ్బంది కొరత తీవ్రంగా వేధిస్తుందని దానిపై దృష్టి సారించాలని, పరిశోధన విద్యార్థులకు ప్రత్యేక వసతి గృహం నిర్మించాలని, న్యాక్ గుర్తింపు కోసం విశ్వవిద్యాలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని దానికి తెలంగాణ విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థుల సంఘం తరపున కావలసిన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఆయన విసి తో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ యాదగిరి, తెలంగాణ విద్యార్థి వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రామావత్ లాల్ సింగ్, నిజామాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# అనుమతులు ఒక విధంగా... నిర్మాణం మరో విధంగా


-శ్రీనగర్ లో అక్రమ నిర్మాణం

-పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి

: నిజామాబాద్ నగరంలో అక్రమ నిర్మాణాలు జరుగుతునే ఉన్నాయి. టీఎస్ బీపాస్ కింద నిర్మాణం అనుమతులు తీసుకోవడం, అనుమతులకు మించి నిర్మాణాలు చేస్తున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. నిజామాబాద్ నగరంలో ప్రైమ్ ఏరియాలలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి. ప్రధాన రహదారులపైన అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా బల్దియా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. నిజామాబాద్ నగరంలోని వినాయక్ నగర్ ప్రాంతంలో గల శ్రీనగర్ కాలనీలో 60 ఫీట్ల ప్రధాన రహదారిని ఆనుకుని ఒక వ్యక్తి భవన నిర్మాణం చేస్తున్నాడు. మూడంతస్తులకు అనుమతులు తీసుకుని ఐదు అంతస్తుల నిర్మాణాన్ని చేపట్టాడు. భవన నిర్మాణం కోసం ఉన్న స్థలం 165 గజాలలోపే ఉండగా సెల్లార్ తో పాటు ఐదంతస్తులు నిర్మించడం గమనార్హం. భవన నిర్మాణం కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణంతో పాటు డొమెస్టిక్ గా కడుతున్నారు. ప్రధాన రహదారిపై నిర్మాణం జరుగుతున్నాఇప్పటి వరకు టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోలేదు. కేవలం అధికారుల కొరత ఉందన్న కారణంతో టీఎస్ బీపాస్ ల ద్వారా అనుమతులు ఇచ్చినప్పుడు మాత్రమే తనిఖీలు నిర్వహించుకోవడం తర్వాత ఎంత వరకు నిర్మాణం జరుగుతుందనే విషయం పట్టించుకోకపోవడం విమర్శలున్నాయి. సంబంధిత భవన నిర్మాణం అక్రమంగా ఇతరుల స్థలంలోకి చొచ్చుకుని నిర్మించారని కోర్టు కేసులు జరిగినా బల్దియాలో మాత్రం చలనం లేదు. అయితే గతంలో పని చేసిన ఓ అవినీతి అధికారి లక్షల రూపాయల మామూళ్ళు తీసుకుని భవన నిర్మాణానికి అనుమతులు ఇప్పించాడని ప్రచారం జరుగుతుంది. అందువల్లనే అటువైపు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు కానీ, టౌన్ ప్లానింగ్ విభాగం కానీ వెళ్లడంలేదని



# నేడు ఎస్ఎల్ఎన్ మ్యాంగో కస్టమర్ మేళ!



## చైర్మన్ కిరణ్ మై, ఎండి జలగం రాకేష్!!

అక్షర విజేత, శివంపేట.

శివంపేట మండల కేంద్రంలోని చంది గోమారం గ్రామము మధ్యలో ఎస్ ఎల్ ఎన్ మ్యాంగో గ్రూప్ ప్రాజెక్ట్ కస్టమర్ మేలా ఉందని ఎస్ ఎల్ ఎన్ మ్యాంగో ప్రాపర్టీస్ చైర్మన్ కిరణ్ మై, ఎండి జలిగం రాకేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీస్ యాజమాన్యం ఇప్పటివరకు 23 వెంచర్లు పూర్తిచేసుకుని, 3000 వేల మంది కస్టమర్ల ఆనందాన్ని చూడగలిగింది అని ఎస్ ఎల్ ఎన్ మ్యాంగో ఎండి జలగం రాకేష్అన్నారు. అదే నిజాయితీతో నిబద్ధత మరో వెంచర్ మీ ముందుకు తీసుకువచ్చామని, నగరానికి చెంతన త్రిబుల్ ఆర్ కు లోపల హెచ్ఎండిఏ పరిధిలోని ఎస్ ఎల్ ఎన్ మ్యాంగో వెంచర్ ప్రారంభించడం జరిగిందని, ఈ వెంచర్ సిరి సంపదలతో కూడుకున్న వెంచర్ అని గుర్తు చేశారు. భూమి ధర నానాటికి పెరుగుతూనే ఉంటుంది కానీ తగ్గదు అని అన్నారు. అనంతరం ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీస్ చైర్మన్ కిరణ్ మై మాట్లాడుతూ ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీ ఏర్పాటు చేసిన ప్రతి వెంచర్ ప్రభుత్వ అనుమతితో కూడిన వెంచర్లే దానిలో ఎలాంటి అనుమానం లేదని అన్నారు. మీ అందరి కోసం దీపావళి ఆఫర్ తీసుకురావడం జరిగిందని అన్నారు. ఎస్ ఎల్ ఎన్ ప్రాజెక్టులో ఏ ప్రాజెక్టులో ప్లాట్ కొనుక్కున్న ప్రతి కస్టమర్ కి 200 గ్రాముల సిల్వర్ అష్టలక్ష్మి కలశాన్ని గిఫ్ట్ గా ఇస్తున్నాము అని అన్నారు. ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీస్ ఏ వెంచర్ కూడా ఎఫ్టిఎల్ జోన్ కానీ బపర్ జోన్ లో కానీ ఉండవు ఏ కస్టమర్ కూడా భయభ్రాంతులకు గురికావాల్సిన అవసరం లేదు అని అన్నారు. ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీ లో పెట్టుబడి మీ పిల్లల భవిష్యత్తు బంగారు బాటలు వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీ యాజమాన్య సభ్యులు పాల్గొన్నారు.




# బీ.సీ కమిషన్ పర్యటన నేపథ్యంలో పకడ్బందీ ఏర్పాట్లు

-సన్నాహక సమావేశంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :


రాష్ట్రంలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన రిజర్వేషన్ల దామాషాపై ఆయా రాజకీయ పార్టీలు, సంఘాలు, ప్రజల అభిప్రాయాలను తెలుసుకునేందుకు వీలుగా తెలంగాణ బీసీ కమిషన్ ప్రతినిధుల బృందం ఈ నెల 29న నిజామాబాద్ కు విచ్చేయనున్న నేపథ్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ ఎస్.కిరణ్ కుమార్ అధికారులకు సూచించారు. బీ.సీ కమిషన్ పర్యటనను పురస్కరించుకుని శనివారం ఐడీఓసీ లో సంబంధిత అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ ఆయా శాఖల అధికారులకు వారు నిర్వర్తించాల్సిన విధుల గురించి వివరిస్తూ, బాధ్యతలను పురమాయించారు. నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాకు సంబంధించి ఈ నెల 29 న నిజామాబాద్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కమిషన్ చైర్మన్ నిరంజన్ నేతృత్వంలోని బీసీ కమిషన్ స్థానిక సంస్థలలో రిజర్వేషన్ల దామాషాపై అభిప్రాయాలు సేకరిస్తుందని అన్నారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిజామాబాద్ జిల్లాకు సంబంధించిన వారు, భోజన విరామం అనంతరం మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు కామారెడ్డి జిల్లాకు చెందిన వారు రాతపూర్వకంగా తమ అభిప్రాయాలను కమిషన్ కు నివేదించవచ్చని తెలిపారు. అభిప్రాయాల సేకరణ కోసం విచ్చేస్తున్న బీ.సీ కమిషన్ పర్యటన గురించి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. కమిషన్ పర్యటనను పురస్కరించుకుని ఆయా శాఖల వారీగా అధికారులు, సిబ్బందికి కేటాయించిన విధులను తు.చ తప్పకుండా పాటించాలని, అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందస్తుగానే పూర్తి చేసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. అత్యంత కీలకమైన అంశంపై కమిషన్ ప్రజాభిప్రాయ సేకరణ జరుపనున్న దృష్ట్యా, ఈ ప్రక్రియకు ఎక్కడ కూడా ఏ చిన్న అవాంతరం తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. తమ అభిప్రాయాలను కమిషన్ కు నివేదించేందుకు హాజరయ్యే వారికి సహకరించేందుకు వీలుగా రెండు హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. సమర్పించవచ్చని సూచించారు. వారి అభ్యర్థనలతో పాటు నిర్దేశిత నమూనాలో వెరిఫికేషన్ అఫిడవిట్ ఆరు సెట్లను అందజేయాల్సి ఉన్నందున రిజిస్ట్రేషన్, హెల్ప్ డెస్క్ విభాగాల వద్ద విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది క్రియాశీలకంగా వ్యవహరించాల్సి ఉంటుందన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ అనంతరం వినతి పత్రాలతో కూడిన పూర్తి వివరాలు, వీడియోలు, ఫోటోగ్రాఫ్స్ తదితర వాటిని కమిషన్ కు సమర్పించాల్సి ఉన్నందున అన్నింటినీ జాగ్రత్తగా సిద్ధం చేసుకోవాలని సూచించారు. కాగా, ఎలాంటి ఒడిదుడుకులకు తావులేకుండా అవసరమైన బందోబస్తును ఏర్పాటు చేస్తామని అదనపు డీసీపీ కోటేశ్వర్ రావు తెలిపారు. సన్నాహక సమావేశంలో డీఆర్డీఓ సాయాగౌడ్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి స్రవంతి, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# అంతర్రాష్ట్ర తనిఖీ కేంద్రాల వద్ద గట్టి నిఘా

## -కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

నిజామాబాద్ జిల్లాలోని అంతర్రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల చెక్ పోస్టుల వద్ద గట్టి నిఘా కొనసాగిస్తున్నామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. సరిహద్దు ప్రాంతాల చెక్ పోస్టుల స్థితిగతులపై రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తి శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత జిల్లాల కలెక్టర్లు, రవాణా శాఖ అధికారులతో సమీక్ష జరిపారు. సరిహద్దు చెక్ పోస్టుల వద్ద కట్టుదిట్టమైన నిఘా కొనసాగేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. ఉమ్మడి తనిఖీ కేంద్రాల వద్ద ఇంకనూ ఏవైనా సదుపాయాలు అవసరం ఉన్నట్లయితే ప్రతిపాదనలు పంపాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, పొరుగున గల మహారాష్ట్రకు ఆనుకుని ఉన్న జిల్లాలోని సాలూరా, కందకుర్తి, పోతంగల్, ఖండ్ గాం ప్రాంతాలలో ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టులు కొనసాగుతున్నాయని తెలిపారు. రవాణా, అటవీ, ఎక్సైజ్, పోలీస్, రెవెన్యూ, వాణిజ్య పన్నుల శాఖలు ఉమ్మడి చెక్ పోస్టుల వద్ద సంయుక్తంగా తనిఖీలు నిర్వహిస్తున్నాయని అన్నారు. ప్రతి చెక్ పోస్టు వద్ద రెండు చొప్పున సీ.సీ కెమెరాలను కూడా ఏర్పాటు చేసి అక్రమ రవాణాకు ఆస్కారం లేకుండా అనునిత్యం పకడ్బందీ పర్యవేక్షణ జరిపిస్తున్నామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

# సీబీసీ ఆధ్వర్యంలో 28, 29న
# "ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్" పై ఛాయా చిత్ర ప్రదర్శన





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో ఆర్మూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా ఈ నెల 28, 29న "ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్" పై రెండు రోజుల పాటు ఛాయాచిత్ర పదర్శన ఏర్పాట్లు చేసినట్లు సీబీసీ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి.ధర్మ నాయక్ తెలిపారు. అందులో భాగంగా సిబిసి ఫీల్డ్ ఆఫీస్ నిజామాబాద్ ఆధ్వర్యంలో ఆర్మూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం "ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్" పై విద్యార్థులకు వ్యాసరచన, రంగోలి పోటీలు నిర్వహించారు. వ్యాసరచన, రంగోలి పోటీలను ఆర్మూర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ వేణు ప్రసాద్, సీబీసీ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి.ధర్మ నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా సీబీసీ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి.ధర్మ నాయక్ మాట్లాడుతూ వ్యాసరచన, రంగోలి పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు "ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్" ఫోటో ఎగ్జిబిషన్ లో అతిథులు చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేయడం జరుగుతుందన్నారు. ఈ ఫోటో ఎగ్జిబిషన్‌ను ఈ నెల 28న ఉదయం 10:30 గంటలకు ఆర్మూర్ ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రారంభిస్తారని తెలిపారు. ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ (ఈబీఎస్‌బీ) కింద జత చేసిన హర్యానా, తెలంగాణ రాష్ట్రాలలోని వివిధ ఆసక్తికరమైన అంశాలు, కళారూపాలు, వంటకాలు, పండుగలు, స్మారక చిహ్నాలు, పర్యాటక ప్రదేశాలు, క్రీడలు మొదలైన వాటిని తెలియజేసేలా ఈ ఛాయా చిత్ర ప్రదర్శనను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ ఎగ్జిబిషన్ అక్టోబర్ 28, 29న ఆర్మూర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ మైదానంలో ఉచితంగా వీక్షించేందుకు తెరిచి ఉంటుందన్నారు. కావున ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ ఛాయా చిత్ర ప్రదర్శనలో అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సునీత, అధ్యాపకులు, పాల్గొన్నారు.


# కందుకూరులో రెచ్చిపోతున్న మట్టి మాఫియా

## రోజు వందల టిప్పర్లు నడుస్తున్న పట్టించుకోని అధికారులు

**అక్షర విజేత మహేశ్వరం**

మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం మీరా?న్ పెట్ రెవెన్యూ పరిధిలోనీ.ప్రభుత్వ భూమిలో జోరుగా కొనసాగుతున్న అక్రమ మట్టి తవ్వకాలు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న అధికారులు,

స్థానిక ఆర్డిఓ ఎంఆర్ఓ సహా సహకారాలతో కోట్లు విలువచేసే మట్టిని మాయం చేస్తున్న మట్టి మాఫియా, లారీలు రాత్రిపూట యదేచ్ఛగా తిరుగుతున్నాయి, ఎందుకు మట్టి మాఫియా ఎవరికి దొరకడం లేదు ఎందుకు అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారా భార్య ప్రభుత్వ ఆదాయంకి కండిపడుతున్న ఎందుకు పట్టించుకోవడం లేదు రెవెన్యూ అధికారులు వారిని పట్టుకుని చట్టపరమైన తీసుకోవాలని, రాత్రిపూట మట్టి రవాణా చేస్తున్న టిప్పర్ల నుండి రోడ్డుపై మట్టి పడడంతో ప్రయాణికులకు గాయాలయ్యే ప్రమాదం ఉంది,





# చెకుముకి సైన్స్ సంబరాలు 2024 పోస్టర్ ఆవిష్కరణ



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తునటువంటి చెకుముకి సైన్స్ సంబరాలు-2024 పోస్టర్ ను శనివారం జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు చేతులు మీదుగా ఆవిష్కరించారు. బాల-బాలికల విద్యా, విజ్ఞానం, వికాసం కోరకై నవంబర్ 7న పాఠశాల స్థాయి, నవంబర్ 21న మండల స్థాయి, నవంబర్ 28న జిల్లా స్థాయిల్లో సైన్స్ టెస్ట్ (సంబురాలు) నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ పరిక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు రాష్ట్ర స్థాయి పోటీలు డిసెంబర్ 14, 15, 16 తేదిల్లో ఆదిలాబాద్ జిల్లాలో నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ పులి జైపాల్, అధ్యక్షులు బాస రాజేశ్వర్, ఉపాధ్యక్షులు శ్రీహరి ఆచార్య, తుక్కడి నారాయణ, కోశాధికారి పండరి, న్యాయవాదులు శంకర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వనదుర్గాభవానీ మాతను దర్శించుకున్న సూర్య మేనేజింగ్ డైరెక్టర్ రామచందర్ రావు



**అక్షరవిజేత,పాపన్నపేట**

తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రసిద్ధి చెందిన శ్రీ ఏడుపాయల వనదుర్గాభవాని మాత అమ్మవారిని శనివారం సూర్య దినపత్రిక మేనేజింగ్ డైరెక్టర్ రామచంద్రరావు, నెట్వర్క్ఇంచార్జ్ భాస్కరరావు, మెదక్ జిల్లా ఇంచార్జ్, సూర్య స్టాఫర్ రామకృష్ణ తదితర జర్నలిస్టులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మెదక్ జిల్లా పాపన్నపేట మండలం ఏడుపాయల పుణ్యక్షేత్రం వద్ద ఉమ్మడి మెదక్ జిల్లా సమావేశాన్ని నిర్వహించారు. సూర్య దినపత్రిక 18 వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.వనదుర్గ అమ్మవారి సన్నిధిలో మేనేజింగ్ డైరెక్టర్ రామచంద్రరావు, నెట్వర్క్ ఇంచార్జ్ భాస్కరరావుతో కలిసి అమ్మవారికి కుంకుమార్చన తదితర ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ అర్చకులచే అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సూర్య దినపత్రిక రిపోర్టర్లు ముఖ్య అతిథులను శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో మేనేజింగ్ డైరెక్టర్ రామచంద్రరావు మాట్లాడుతూ దినదినాభివృద్ధిగా సూర్య దినపత్రిక ప్రజల విశ్వాసాన్ని చూడగొన్నదని ప్రశంసించారు. సూర్య దినపత్రిక 18వ వార్షికోత్సవం జరుపుకోవడానికి ముఖ్య కారణం జర్నలిస్టులేనని స్పష్టం చేశారు. ప్రతిరోజు అన్ని రకాల వార్తల సేకరించి సంస్థ ప్రగతిలో భాగస్వాములైన జర్నలిస్టులను అభినందించారు. వారి సేవలను గుర్తిస్తూ ప్రతి జర్నలిస్టును ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సూర్య దినపత్రిక మెదక్ జిల్లా స్టాఫర్ రామకృష్ణ,సంగారెడ్డి,సిద్దిపేట స్టాపర్లు, ఆర్సి ఇన్చార్జులు, జర్నలిస్టులు పాపన్నపేట జగదీష్, పెద్ద శంకరంపేట సాప మాణయ్య, చంద్రశేఖర్, తదితర మండలాల విలేఖరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర క్రీడ సారథిగా ఎంపికైన తరుణ్ తేజ్‌కు చేయూతనందించిన సంఘ సేవకులు!

## తాజా మాజీ జెడ్పీటిసి పబ్బ మహేష్ గుప్తా!!



**అక్షర విజేత, శివంపేట.**

శివంపేట మండల కేంద్రంలోని దొంతి గ్రామానికిచెందిన వరుణ్ తేజ అండర్ 17 విభాగం వాలీబాల్ జట్టుకు సారథిగా ఎంపికైన సందర్భంగా ప్రోత్సహం నిమిత్తం ప్రముఖ సంఘసేవకులు తాజామాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా తన స్వంత నిధులనుండి 10,000 పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం తాజామాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా మాట్లాడుతూ నేటి యువత చేడు మార్గంలో పోకుండా చదువుతో పాటు, క్రీడారంగంలో కూడా రాణించాలని తెల్పుతూ ఇంకా బవిషత్తులో వివిధ రంగంలో ప్రతిభ చూపిన యువతకు ఎల్లపుడు అందుబాటులో ఉంటూ ఆదుకుంటానని అన్నారు.ఈకార్యక్రమంలో శివంపేట దొంతి గ్రామాలకు చెందిన క్రీడాకారులు తరుణ్ తేజ తోపాటు నాయకులూ మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాసగౌడ్, ముదగల లక్ష్మీ నరసయ్య, ఎల్ఐసి శ్రీను వాసు గుప్తా, మేస్త్రి వెంకటేష్ లు మరియు పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేయించిన ఆపద్బాంధవుడు!

**తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా!!**



అక్షర విజేత ,శివంపేట.

శివ్వంపేట మండల కేంద్రంలోని దంతాన్ పల్లి గ్రామానికి చెందిన కన్నారం పోచమ్మ,ఇటీవల అనారోగ్యం కారణం వల్ల, మృతి చెందిన విషయం గ్రామస్తులు ద్వారా తెలుసుకుని, ప్రముఖ సంఘ సేవకులు, తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా, బాధిత కుటుంబానికిఆర్థిక సాయం నగదు 5000 వేల రూపాయలు మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులుఅధ్యక్షులునాగేశ్వరరావు,గ్రామ తాజా మాజీ సర్పంచ్ దుర్గేష్, చేతుల మీదగా, బాధిత కుటుంబానికి ఆర్థిక సాయంఅందజేశారు. ఇట్టికార్యక్రమంలో,శ్రీనివాస్ పార్వతులు శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ ఉపాధ్యాయులకు నగదు రహిత వైద్య సేవలను అందించేందుకు కృషి చేస్తా..

**పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి.**



అక్షరవిజేత, కరీంనగర్:

ప్రైవేటు ఉద్యోగ ఉపాధ్యాయులకు అన్ని ఆసుపత్రులలో నగదు రహిత వైద్య సేవలు అందించే విధంగా శాయశక్తుల కృషి చేస్తానని రాజ్యాంగంలో కల్పించబడ్డ హక్కులను దరి చేర్చడమే లక్ష్యంగా పనిచేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు శనివారం జమ్మికుంట పట్టణ కేంద్రంలో పట్టభద్రుల ఓటరు నమోదు అవగాహన కార్యక్రమంలో భాగంగా పలు పాఠశాలల్లో ప్రచారం నిర్వహించారు జమ్మికుంటకు విచ్చేసిన నరేందర్ రెడ్డికి స్థానిక యువత అయ్యప్ప టెంపుల్ నుండి గాంధీ విగ్రహం వరకు బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు మహాత్మా గాంధీ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు అనుమతులు ఇచ్చే సమయంలో కఠినతరమైన నిబంధనలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ఫైర్ సేఫ్టీ క్రీడా మైదానాలు నీటి వసతుల తదితర అంశాలను ప్రభుత్వం పరంగా అందించేందుకు కృషి చేస్తానని అన్నారు రాబోయే రోజుల్లో ప్రైవేటు పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు మినిమమ్ బేసిక్ శాలరీఅమలు జరిగే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తానని అన్నారు రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు డిగ్రీ పీజీ కళాశాలల యజమాన్యాలకు పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదలకు సహకరిస్తానని హామీ ఇచ్చారు. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు ప్రతి ఒక్క పట్టభద్రుడు నవంబర్ 6 లోపు తమ యొక్క ఓటు నమోదును చేసుకోవాలని పిలుపునిచ్చారు మిస్డ్ కాల్ క్యాంపెయిన్ ద్వారా ఓటరు నమోదు కార్యక్రమం చేపడుతున్నామని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు అర్జున్ చిరంజీవి రత్నాకర్ సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ ఆత్మీయ సమ్మేళన జయప్రదం చేయండి

**బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ పిలుపు**



అక్షరవిజేత,దేవరకొండ

దేవరకొండ పట్టణంలో డిండి రోడ్డు వైష్ణవి ఫంక్షన్ హాల్ నందు ఈనెల 28 సోమవారం నాడు బీసీల ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు ఈ సమావేశానికి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, మాజీ రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ విచ్చేయుచున్నారు. ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం బీసీల ఆత్మగౌరవమైన స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లు,చట్టసభలో రిజర్వేషన్లు, ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు, జీవో నెంబర్ 29 పై చర్చ జరుగుతుంది. కావున నియోజకవర్గంలో ఉన్నటువంటి బీసీలందరూ ఉదయం 10 గంటలకు హాజరై విజయవంతం తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలో ఉన్నటువంటి వివిధ కుల సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, బీసీ సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు, మహిళ, యువజన, విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలను పరిశీలించిన చైర్మన్ బరిగల హేమలత రాజ గౌడ్

అక్షర విజేత మహేశ్వరం

మహేశ్వరం మండలం తుక్కుగూడ తుక్కుగూడ మున్సిపాలిటీ రావిర్యాల బాలుర,బాలికల హై స్కూల్ మరియు ప్రైమరీ స్కూల్ లో టాయిలెట్స్ మరియు మధ్యాహ్నం భోజనం, విద్యా బోధన గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ బరిగెల హేమలత రాజు గౌడ్, మాట్లాడుతూ అన్ని రంగాలలో విద్యార్థులు చదువుతోపాటు క్రీడలతో పాటు ముందు ఉండాలని చెప్పడం జరిగింది.. మరియు 3వ వార్డ్ లో సీసీ రోడ్డు పనులను పరీక్షించడం జరిగింది..ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ ఎరుకల శివ కుమార్,తూర్పు అనిత జయరాజ్,రాజమోని రాజు,నార్లకంటి బలరాజ్,లవ కుమార్, బరిగెల శ్రీధర్,ప్రశాంత్ పాల్గొన్నారు.



# ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



అక్షర విజేత మోమిన్ పేట్ మండల్

గ్రామాలలోఅనారోగ్యముతో ఉన్న రోగులు ఆరోగ్యంగా ఉండాలని ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని డాక్టర్ శ్రీమహి అన్నారు శనివారం మోమిన్పేట్ మండల్ దుర్గం చెరువు గ్రామంలో మాలాంటి నిరుపేదల కొరకు డాక్టర్లను తీసుకొచ్చిన వెంకటేష్ గౌడ్ కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు వెంకటేశం గౌడ్ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా మహావీర్ హాస్పిటల్ వైద్య నిపుణులు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో జ్వరం చలి మలేరియా టైఫాయిడ్ విషజ్వరాలు రాకుండా చూసుకోవాలని వారన్నారు అలాగే వృద్ధులకు కాళ్ల నొప్పులు మేజర్ వంటి ప్రాబ్లం లేకుండా ఉండాలని ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని వారు అన్నారు గ్రామంలో 357 మంది రోగులకు మందులు సరఫరా చేశామని మేజర్ ప్రాబ్లం ఉన్న వారికి వికారాబాద్ ఆసుపత్రికి రావాలని సూచించారు అక్కడ అన్ని సౌకర్యంగా మందులు మిషన్స్ ఉంటాయని అక్కడ వచ్చిన వారికి చికిత్స చేసి పంపుతామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మయూరియా శ్రీలత మతిన్ అనురాగ స్వరోచి గ్రామ ప్రజలుతదితరులు పాల్గొన్నారు



# నేడే ఎస్ఎల్ఎన్ మెగా కస్టమర్ మేళా!



అక్షర విజేత, శివంపేట.

శివంపేట మండల కేంద్రంలోని చెంది గ్రామంలో ఎస్ ఎల్ ఎన్ మ్యాంగో గ్రూప్ ప్రాజెక్ట్ కస్టమర్ మేళ ఉందని ఎస్ఎల్ఎన్ మ్యాంగో ప్రాపర్టీస్ చైర్మన్ కిరణ్ మై ఎండి రాకేష్ తెలిపారు. అనంతరం ఇరువురు మాట్లాడుతూ దీపావళి పురస్కరించుకొని ఈనెల 27న ఆదివారం రోజున తూప్రాన్ సమీపంలోని ఎస్ఎల్ఎన్ మ్యాంగో గ్రోవ్ ప్రాజెక్టో మెగా కస్టమర్ మేళా నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా ప్లాటు కొనుగోలు చేసిన ప్రతి కస్టమర్ కు 200 గ్రాముల అష్టలక్ష్మి సిల్వర్ కలశంగిఫ్ట్ గా ఇవ్వనున్నాం అని అన్నారు. ఈ దీపావళికి మీ ఇంటికి లక్ష్మీ దేవి వస్తుందని అన్నారు. వెంచర్ ను 10వేలు కట్టి ప్లాట్ బుకింగ్ చేసుకుని 200 గ్రాముల అష్టలక్ష్మి కలశం గిఫ్ట్ గా పొందండి. 11 లక్షలకే 151 గజాలు

మేడ్చల్ తూప్రాన్ పట్టణాలకు మధ్యలో ఎన్ హెచ్44 జాతీయ రహదారికి అతి సమీపంలో

## కస్టమర్లకు అసోసియేట్ మిత్రులకు దీపావళి కానుకలు!!

హెచ్ఎండిఏ పరిధిలో అద్భుతమైన ఫామ్ ల్యాండ్ ప్రాజెక్టు సకల వసతులతో మీ ముందుకు వచ్చింది. అసోసియేట్ మిత్రులకు అద్భుత అవకాశం. 200 గజాలు ప్లాట్ బుకింగ్ చేసిన అసోసియేట్ మిత్రులు బ్యాంకాక్ టూర్ సెలెక్ట్ కానున్నారు. 400 గజాలు బుకింగ్ చేసిన మిత్రులు మలేషియా టూర్ సెలెక్ట్ కానున్నారు. ఇట్టి అవకాశాన్ని కస్టమర్లు మరియు అసోసియేట్ మిత్రులు సద్వినియోగం చేసుకోగలరని ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీస్ చైర్మన్ కిరణ్ మై మరియు ఎండి జలగం రాకేష్ విజ్ఞప్తి చేశారు.




# రోడ్డు ప్రమాదాల నివారణకు గడ్డి,పిచ్చి మొక్కల తొలగింపు



అక్షర విజేత సిద్దిపేట

రోడ్డు ప్రమాదాల నివారణ గురించి వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో కలసి తగుచర్యలు తీసుకోవడం జరుగుతుంది. సిద్దిపేట ఏసిపి మధు మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం, రోడ్డు ప్రమాదాల నివారణ గురించిముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు, మరియు ఎక్కువ రోడ్డు ప్రమాదాలు మానవ తప్పిదం, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం అవగాహన రాహిత్యంతో వాహనాలు నడపడం వల్ల తరచుగా యాక్సిడెంట్ జరిగి ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపినారు. హెచ్ కె ఆర్, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ అధికారుల సమన్వయంతో

థర్మో ప్లాస్టిక్ పెయింట్స్, హజ్డాడ్ మార్కర్, రేడియం స్టెడ్స్, బ్రింగ్ లెటర్స్, సైనింగ్ బోర్డ్స్,వేగ నియంత్రణ బోర్డు త్వరలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మరియు ఈ మధ్యకాలంలో కురిసిన వర్షాలకు రోడ్లు గుంతలు పడి నాయని వాటిని పూడ్చుడం జరుగుతుందన్నారు. మెయిన్ రోడ్ కు వచ్చే అప్రోచ్ రోడ్లపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేస్తామన్నారు. రాజీవ్ రహదారిపై ఇతర రోడ్లలో కార్నర్స్ వద్ద చెట్ల కొమ్మలు ఏపుగా పెరగడం వలన దగ్గరికి వచ్చే వరకు వాహనాలు వచ్చేవి కనబడుట లేదు అందువలన పెరిగిన కొమ్మలను తీసివేయడం మొదలైన పనులు చేపడతామని తెలిపారు. స్పీడ్ లేజర్ గన్ ద్వారా వేగ నియంత్రణ చర్యలు చేపడతామని తరచుగా వాహనాలు తనిఖీ చేయు మద్యం సేవించిన వారికి అతి వేగంగా వాహనాలు నడిపిన వారికి కౌన్సెలింగ్ నిర్వహిస్తామని తెలిపినారు.

**రోడ్డు ప్రమాదాలనివారణ చర్యల గురించి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సమీక్షించారు.**
**మానవ తప్పిదం అధిక వేగం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి.**
**రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలి.**

వేగ నియంత్రణ గురించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి వాహనదారుడు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనను పాటించి వాహనాలు నడిపినచో రోడ్డు ప్రమాదాల నివారించవచ్చుని సూచించారు. రాజీవ్ రహదారి మరియు ఇతర స్టేట్ హైవేలపై రోడ్ సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్ని డిపార్ట్మెంట్ల సమన్వయంతో పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.




# పేకాట స్థావరంపై పోలీసుల దాడి

అక్షర విజేత సిద్దిపేట



సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దోర్నాల గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, సిద్దిపేట రూరల్ పోలీసులు వెళ్లి రైడ్ చేయగా ఇద్దరు వ్యక్తులు పారిపోయినారు, మిగతా 04 మంది అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 3,700/-వేల రూపాయలు, 05 మోటర్ సైకిల్లు, 04మొబైల్ ఫోన్లు, స్వాధీనం చేసుకున్నారు. సిద్దిపేట రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు, సిద్దిపేట రూరల్ ఎస్ఐ అపూర్వ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో, పట్టణాలలో ఫామ్ హౌస్ లలో, ఇళ్ళల్లో పేకాట, బహిరంగ ప్రదేశంలో జూదం మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

# ఇందిరా మహిళా శక్తి యూనిట్లను పరిశీలించిన కలెక్టర్

అక్షర విజేత:చిగురుమామిడి:



కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని ఇందుర్తిలో ఇందిరా మహిళా శక్తి యూనిట్లను బ్యూటీ పార్లర్, మాచింగ్ సెంటర్,పిండి గిర్నీలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్,అధికారులు పరిశీలించారు. ఇందిరా మహిళా శక్తి లబ్దిదారులు బ్యాంక్ లింకేజీ ఋణం ద్వారా యూనిట్ ఏర్పాటు చేసిన అంబటి శైలజ బ్యూటీ పార్లర్,కోడూరి రాజమణి పిండిగిర్ని,పున్నం మౌనిక పిండిగిర్ని యూనిట్ నిర్వాహకులతో మాట్లాడారు. వారి యొక్క ఆదాయం గురించి అడిగి ఒక్కొక్కరికి వరుసగా నలభై వేలు,పదిహేను వేలు వస్తున్నట్లు తెలుసుకొని యూనిట్లను నడుపుతున్న సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డీ.ఆర్.డి.ఓ వుప్పుల శ్రీధర్,ఎంపీడీవో ఖాజా మొయినోద్దిన్ డీ.పీ.ఎం, సిహెచ్ ప్రవీణ్ కుమార్,ఎం పీ.ఓ బండ రాజశేఖర్ రెడ్డి, ఆర్.ఐ అరుణ్ కుమార్, ఏ.పి.ఎం మట్టేల సంపత్, సిసి దుబ్బాక వెంకటేశ్వర్లు,మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో ద్వితీయ స్థానంలో నిలిచినా ఎంజెపీ ఐనవోలు బాలుర పాఠశాల క్రీడాకారులు



అక్షర విజేత అయినవోలు

అక్టోబర్ 23నుండి 25వ తేదీ వరకు జనగామ జిల్లా లోని స్టేషన్ ఘనపూర్ లో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి మహాత్మ జ్యోతి బాపులే అండర్ 17 ఇయర్స్ కబడ్డీ, ఖో -ఖో, వాలీబాల్,టెన్నికిట్, అథ్లెటిక్స్ క్రీడాకారులు జరిగాయి. ఈ పోటీలలో 18 స్కూల్ లు పాల్గొన్నారు మహాత్మ జ్యోతి బాపూలె ఐనవోలు బాలుర కబడ్డీ జట్టు ఫనల్స్ లో పెద్ద వంగర జట్టు తో తలబడి 24-23 తేడా తో ద్వితీయ స్థానం దక్కించుకుంది.సంస్కృతిక కార్యక్రమం లో (పాటల పోటీలో )బన్నీ తొమ్మిదో తరగతి విద్యార్థి కూడా ద్వితీయ స్థానం దక్కించుకున్నాడు. కబడ్డీ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పి సిద్దు. తొమ్మిదో తరగతి, బి. తులసి రామ్ పదవ తరగతి ఖో -ఖో పోటీలో ఎం. రూత్విక్ పదవ తరగతి, వీరు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. వీరిని ఐనవోలు బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలత గారు మరియు ఉపాధ్యాయ బృందం క్రీడాకారులను వ్యాయామ ఉపాధ్యాయుడు సందీప్ గారి ని అభినందించారు.

## ఏఐఎస్ఏ నూతన సభ్యుల ఎంపిక







అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

ఏఐఎస్ఏ మొదటిసారి హెచ్.సి.యూ విద్యార్థి సంఘం ఎన్నికల్లో కామ్రేడ్ ఫాతిమా స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్‌లో కౌన్సిలర్‌గా, హెచ్.సి.యూ లోని స్కూల్ ఆఫ్ సోషల్ సైన్సెస్‌లో కౌన్సిలర్ పదవిని కామ్రేడ్ నితీష్ గెలుచుకున్నారు. అలాగే ఏఐఎస్ఏ ఎంఎస్ఎఫ్ ఎన్.ఎస్.యు.ఐ ప్యానెల్ సెంట్రల్ ప్యానెల్‌లో సాంస్కృతిక కార్యదర్శి పదవిని మంగ్పీ గెలుచుకున్నారు.

## పోలీసు అమరులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలి

**సిద్దిపేట పట్టణం లో సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.**

**ఉత్సవంగా పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు.**

**పట్టణ పురవీధుల గుండా అమరవీరులను స్మరించుకుంటూ కొనసాగిన సైకిల్ ర్యాలీ.**



అక్షర విజేత సిద్దిపేట

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా శుక్రవారం ఉదయం హైదరాబాద్ రోడ్డు శ్రీనివాస్ థియేటర్ వద్ద సిద్దిపేట ఏసిపి జి మధు, జెండా ఊపి సైకిల్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిద్దిపేట ఏసిపి జి మధు, మాట్లాడుతూ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా శుక్రవారం సైకిల్ ర్యాలీని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సైకిల్ ర్యాలీ ముఖ్య ఉద్దేశం పోలీసు అమరవీరులు చేసిన త్యాగాలను ప్రజలకు తెలియజేయాలని ఉద్దేశంతో నిర్వహించడం జరుగుతుందని. పోలీసు అమరవీరులను అనునిత్యం స్మరించుకుంటూ, నిరంతరం ప్రజలలో చిరస్మరణీయంగా ఉండటానికి నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలలో పోలీసుల సత్సంబంధాలను మెరుగుపరుచుకోవడానికి బాగా ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, వన్ టౌన్ ఎస్ఐ నరసింహారావు, మరియు విద్యార్థిని విద్యార్థులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## చిన్నారులకు వైద్య పరీక్షలు

అక్షర విజేత ఖానాపూర్:



అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారుల ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆర్బీఎస్కే వైద్యులు డాక్టర్ నాగరాజు సూచించారు. శనివారం ఖానాపూర్ మండలంలోని రాజురా సబ్ సెంటర్,ఏక్బాల్ పూర్ అంగన్వాడీ కేంద్రాలలో ఉన్న చిన్నారులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల తల్లిదండ్రులకు పిల్లల ఆరోగ్య రక్షణ పట్ల పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ శ్రీలత,హెల్త్ సూపర్వైజర్ ప్రేమలత,అంగన్వాడీ టీచర్లు,ఆశా వర్కర్లు,తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఈగ మల్లేశం





అక్షర విజేత వర్ధన్నపేట

వివిధ కారణాల చేత మృతి చెందిన పలు మృతుల కుటుంబాలను కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం పరామర్శించారు.వర్ధన్నపేట పట్టణానికి చెందిన బరిగెల కొమ్మాలు ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.పట్టణంలోని ఫిరంగడ్డకు చెందిన పూజారి శ్రీనివాస్ తల్లి పూజారి లక్ష్మి ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిదంగా పట్టణానికి చెందిన బొమ్మగాని సారంగపాణి శనివారం మృతి చెందగా మృతదేహాన్ని సందర్శించి భౌతిక కాయంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఆయన వెంట సిలువేరు కుమారస్వామి,తూళ్ళ కుమార స్వామి,నిమ్మాని సోమేశ్వర రావు,సుధాకర్,బక్కతట్ల రాజు,పూజారి సురేష్,ఐత యాకాంతం,సారయ్య,కొండేటి శ్రీనివాస్, కరిమిల్ల సంపత్ రావు,చిమ్మని గోపి,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలకు అదిరోధించాలంటే విద్యార్థులు శ్రమపడాలి



**మోడల్ స్కూల్ లలో 11 సంవత్సరాల తరువాత బదిలీలు జరిగాయి**

**విద్యార్థులు మరింత ఇంగ్లీష్ లో రాణించాలి**

అక్షర విజేత: చిగురుమామిడి:

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని చిన్న ముల్కనూర్ మోడల్ స్కూల్ లో విద్యార్థులకు రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ షూస్ పంపిణీ చేశారు.మోడల్ స్కూల్ లో విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు,గుడ్ టచ్ బ్యాడ్ పై విద్యార్థుల రోల్ ప్లే ను విక్షించారు ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ కలెక్టర్ చొరవతో సిఎస్.ఆర్ ఫండ్స్ ద్వారా షూస్ పంపిణీ చేయడం జరుగుతుంద న్నారు. ఈ మండలంలో ప్రభుత్వ పాఠశాలలో 1098 మంది విద్యార్థులకు షూస్ పంపిణీ చేస్తున్నమన్నారు.పాఠశాల ప్రభుత్వం ప్రజలపాలన లో పార్లమెంట్ ఎన్నికలకు ముందు వేసవి సెలవులకు ముందే పాఠశాలలో మార్పు తేవాలనే ఉద్దేశ్యంతో అమ్మ ఆదర్శ పాఠశాలల కింద అన్ని పాఠశాలలో మౌలిక వసతులు కల్పించామని తెలిపారు మోడల్ స్కూల్ లో 11 సంవత్సరాల తరువాత ట్రాన్సఫర్ జరిగిందన్నారు 19 వేల మంది ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ,35 వేల మందికి బదిలీలు జరిగాయన్నారు.ఉన్నత శిఖరాలకు అదిరోధించాలంటే విద్యార్థులు శ్రమ పడాలనీ పిలుపునిచ్చారు మీకు ఏమైనా ఇబ్బంది ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారుషూ పంపిణీ చేయగానే మధ్యాహ్న భోజనం పెట్టగానే మీ లైఫ్ స్టైల్ మారదు మీరు ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే కష్టపడాలన్నారు.విద్యార్థులకు శిక్షణ ఇచ్చే క్రమంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజా పాలన లో రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నారు.ఈ మోడల్ స్కూల్ లో విద్యార్థులు మరింత ఇంగ్లీష్ లో రాణించాలి ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.మన జిల్లా నుండి ప్రాతినిద్యం వహించిన మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 14 భాషల్లో మాట్లాడారనీ మీరు కూడా ఇంగ్లీష్ ,హిందీ ఇతర భాషలు కూడా నేర్చుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి,అడిషనల్ కలెక్టర్ ప్రఫూల్ దేశాయ్ ఆర్డీవో మహేష్, డీఈవో జనార్ధన్,ఎమ్మార్వో రమేష్ ఎంపీడీవో కాజా మోహినుద్దీన్ ఎంఈవో పావని, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ హార్జిత్ కౌర్ ఇతర అధికారులు పాల్గొన్నారు



## ఆకృతి ప్రాజెక్టు వారి నుండి రోబోటిక్స్ సైన్స్ కిట్ల పంపిణీ



అక్షర విజేత షాబాద్

షాబాద్ మండలంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్,ఆకృతి ప్రాజెక్టు వారు సైన్స్ కిట్లను అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ కోఆర్డినేటర్ శ్రీను యాదవ్, ప్రాజెక్ట్ లీడ్స్ .పవిత్ర, అమ్తుల్, ఫీల్డ్ ఆఫీసర్లు సంతోష్,పవన్, ప్రవళిక, నవిత, మౌనిక, కవిత, బిక్షపతి పాల్గొన్నారు జడ్పిహెచ్ఎస్ మన్మరి, సర్దార్ నగర్, బాలుర, బాలికల , రేగడి దోస్వాడ, తాళ్లపల్లి,హైతాబాద్ మరియు పోతుగల్ పై 8 ఉన్నత పాఠశాలలకు ఎక్స్పీరియన్షియల్ లెర్నింగ్ కిట్స్ ని ఇవ్వడం జరిగింది. వీటి ద్వారా పిల్లలకు 7, 8 %౮%9వ తరగతి విద్యార్థులకు వారి సైన్స్ లో ఉన్న ప్రయోగాలు వాటి యొక్క సైన్స్ పరికరాలను అలాగే అవి ఎలా ఉపయోగించాలో అని తెలియడం కోసం వాటితోపాటు మాన్యువల్ ని కూడా పాఠశాలలకు అందజేయడం జరిగింది. ఏడవ తరగతికి 7 కిట్లు 8వ తరగతికి 7 కిట్లు తొమ్మిదో తరగతికి 7 కిట్లు మొత్తం ఒక పాఠశాలకి 21 కిట్లను అందజేయడం జరిగింది వీటిని ఉపయోగించి సైన్సు ఉపాధ్యాయులు పాఠ్యాంశాలను , ప్రయోగాలను,సులభతరంగా బోధించవచ్చు. వీటితోపాటు %గ్రామీ% బాలికల పాఠశాలల, సర్దార్ నగర్, హైతాబాద్, తాళ్లపల్లి పాఠశాలలకు రోబోటిక్ కిట్స్ కూడా ఇవ్వడం జరిగింది. వీటి ద్వారా విద్యార్థులకు రోబోటిక్స్ ఎలా పనిచేస్తాయో వాటికి ఎలాంటి మెటీరియల్స్ ఉపయోగిస్తారు తెలియజేస్తారు, ఇచ్చిన కిడ్స్ ని ఉపయోగించుకొని విద్యార్థులకు కోడింగ్ నేర్పించి యంత్రాల కవి ఎలా ఉపయోగించాలో తెలియజేస్తాం.

## షాబాద్ గ్రంథాలయాన్ని సందర్శించిన మధుసూదన్ రెడ్డి

అక్షర విజేత షాబాద్ :

రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎల్లుగంటి మధుసూదన్ రెడ్డి రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ సెక్రటరీ మనోజ్ కలిసి షాబాద్ మండల కేంద్రంలో గల గ్రంథాలయాన్ని సందర్శించడం జరిగింది. స్థానికులు విజ్ఞప్తి మేరకు గ్రంథాలయం చుట్టూ ప్రహరీ గోడ నిర్మించి, అతి తొందరలో ఈ యొక్క గ్రంథాలయాన్ని ప్రారంభోత్సవం చేసుకుందామని మాటివ్వడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కావలి చంద్రశేఖర్, షాబాద్ ఎంపీటీసీ సభ్యులు గుండాల అశోక్, నాయకులు దండు రాహుల్ గుప్తా, మహమ్మద్ అన్వర్,అక్తర్ పాషా , సుభాష్ రెడ్డి, సంజీవరెడ్డి, ఈగ ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మహమ్మద్ అహమ్మద్ జానీ, చేవెళ్ల స్వామి, కృష్ణ ,గౌరీశ్వర్, సత్యనారాయణ, కిషోర్ నాయక్, ప్రశాంత్ ,జలీల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఒకసారి రక్తదానం, ఎల్లప్పుడూ ప్రాణదానం

**-చేవెళ్ల ఏసీపీ కిషన్ గౌడ్**



అక్షర విజేత షాబాద్:

రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతి రక్తపు బొట్టు ఓ మనిషి ప్రాణాన్ని కాపాడుతుందని చేవెళ్ల ఏసీపీ కిషన్గౌడ్ పేర్కొన్నారు. షాబాద్ మండల కేంద్రంలోని ఎంఎస్ గార్డెన్లో పోలీసు అమరవీరుల సంస్కరణ వారోత్సవాల సందర్భంగా షాబాద్ సీఐ కాంతారెడ్డి ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ వారి సౌజన్యంతో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. అనంతరం పోలీసు అమరులకు నివాళ్లు అర్పించారు. 200 యూనిట్ల కక్తాన్ని 205 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలకు భద్రత కల్పించడమే పోలీసుల ప్రధాన లక్ష్యమని అన్నారు. యువత స్వచ్ఛదంగా రక్తదానం చేయడానికి ముందుకు రావాలన్నారు. రక్తదాన శిబిరాలు ప్రాణపాయంలో ఉన్నవారికి రక్తదానం చేసి అదుకోవాల్సిన బాధ్యత అందరికి ఉందన్నారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు ఆరోగ్యవంతంగా ఉన్న ప్రతి యువకుడు రక్తదానం చేయాలని కోరారు. రక్తదానం మహాదానమని వారు తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ఎక్కువ రక్తం పోవడం వల్ల కొంతమంది ప్రాణాలు పోతాయని అలాంటి వారికి రక్తదానం దేశ ప్రాణాలు కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు నవీన్రెడ్డి, సతీష్ కుమార్, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, పోలీస్ సిబ్బంది. గ్రామస్తులు తదితరులున్నారు

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం...



అక్షర విజేత మెదక్ జిల్లా ప్రతినిధి:

మెదక్ జిల్లా కౌడిపల్లి మండలంలోని రాజిపేట గ్రామంలో నేడు వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఇందిరా గాంధీ పథకం ఏపిఎం సంగమేశ్వర్. శనివారం వరి కొనుగోలు కేంద్రాన్ని కొబ్బరికాయ కొట్టి కేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఐకెపి ఎపిఎం మాట్లాడుతూ రైతులు వరి కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని అదేవిధంగా తేమ శాతం సరిగా ఉండేటట్టు చూసుకొని గన్ని బ్యాగులలో ధాన్యాన్ని నింపాలని అంతేకాకుండా ధాన్యంలో నల్ల మట్టి తాళ్ళు రాకుండా జాగ్రత్త పడాలని రైతులకు సూచనలు చేశారు. రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్నా మా దృష్టికి తీసుకురావాలని వారికి తెలిపారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు ఉపయోగపడే విధంగా మంచినీరు టెంటూ తాగునీరు తేమ శాతం చూసే యంత్రాలు అందుబాటులో ఉన్నాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిసి నాగరాజు గ్రామ కార్యదర్శి నిర్మల తాజా మాజీ సర్పంచ్ లింగం గౌడ్ రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు గణేష్ గౌడ్ సి ఏ లావణ్య వీరితోపాటు ఎస్ ఎస్ జి అధ్యక్షులు కవిత రెహానా మానస రైతులు యాద గౌడ్ వెంకటయ్య షాప్ దీన్ వెంకటయ్య కిషన్లు తదితరులు పాల్గొన్నారు.